WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఆగస్టు 22, 2024 | సంపుటి - 20 | సంచిక 342 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.





జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం.. నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది.

### జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై

# స్టే నిరాకరణ

## కూల్చివేతలపై హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు

**హైదరాబాద్,ఆగస్ట్21(నినాదం):**

హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడిరది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చివేసింది, ప్రతి కూల్చివేతలోనూ నిబంధనలు పాటించారా? దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించారా? అని ప్రశ్నించింది.

04



### గతంలో సొంతం..

# ఇప్పుడు లీజ్..?

జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు.

- పేదల ఇళ్లను కాదు.. దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి
- పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి సంజయ్



### జన్వాడ ఫామ్ హౌస్

# లీజు మాత్రమే

## నాకు పసొంతంగా ఫామ్‌హౌజ్‌లు లేవు

- అది అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా
- మంత్రుల పామ్ హౌజ్‌ల నుంచే కూల్చివేతలు సాగాలి
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్

### సత్తాకు ఇది


# నిదర్శనం

## ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు ఉత్తమ ర్యాంక్

### అభినందించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నినాదం:**

02



ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎంపికైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు.



### దేశంలో జనగణనకు

# రంగం సిద్ధం

వచ్చే నెలలోనే ప్రారంభించే అవకాశం

తూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం. పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే.. అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడింది. ▸2లో..

### పారదర్శకంగా.. వేగంగా

# భూసేకరణ

ఏరోజుకారోజు వివరాలు అందించాలి

దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి

## ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా

### ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయాలన్నారు.

**హైదరాబాద్,ఆగస్ట్21(నినాదం):**

ఆర్‌ఆర్‌ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు.

02



### కాశ్మీర్ ఎన్నికలపై

# బిజెపి దృష్టి

## కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు ఎన్నికల బాధ్యతలు

న్యూఢిల్లీ, నినాదం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బిజెపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించింది. ఈ మేరకు బిజెపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు.

02

### వేగంగా విస్తరిస్తున్న

# మంకీపాక్స్

## దేశంలో ముందస్తు చర్యలకు దిగిన కేంద్రం

### కరోనా అంత ప్రమాదకారి కాదన్న ఆరోగ్య సంస్థ

న్యూఢిల్లీ, నినాదం: మంకీపాక్స్ వేగంగా వ్యాపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతోంది. పొరుగుదేశాల్లోనూ కేసులు నమోదవడంతో... కేంద్రం మరింత అప్రమత్తమైంది. దాయాది దేశం పాకిస్తాన్‌లో నాలుగు కేసులు నమోదయ్యాయి. అంతేకాదు.. పాక్ ఆక్రమిత కశ్మీర్ లోనూ ఒక ఎంపాక్స్ కేసు వెలుగు చూసింది. సౌదీ నుంచి పీఓకే కి వచ్చిన ఒక వ్యక్తిలో మంకీపాక్స్ లక్షణాలు కనిపించాయి.

02

### వెలుగులోకి వస్తున్న కాలేజీ మాజీ చీఫ్

# అక్రమాలు

- ట్రైనీ డాక్టర్ హత్య కేసులో...
- అన్‌క్లెయిమ్‌డు శవాల అమ్మకం జరిగినట్లు గుర్తింపు



వివరాలు 2లో..

### రామగుండం నగరాన్ని

# మోడల్ సిటీగా మారుస్తాం

- ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నారు
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- త్వరలోనే నగర ముఖచిత్రం మారితుంది : ఎంపీ గడ్డం వంశీ
- పనులు ప్రారంభించాం : ఎమ్మెల్యే ఠాగూర్



వివరాలు 2లో..

### రుణమాఫీ పేరుతో రైతులకు

# కుచ్చుటోపీ

## రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకం

- ప్రభుత్వం అర్ధసత్యాలు, అసత్యాలను చెబుతోంది
- మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది
- ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు



వివరాలు 2లో..




### దోమల బెడదాయె..

# కునుకు కరువాయె

- మంథని సివిల్ ఆస్పత్రిలో లోపించిన పరిశుభ్రత
- వార్డుల చుట్టూ పిచ్చి మొక్కలు
- రోగుల వెంట వచ్చిన వారికి అనారోగ్యం

03

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 21(నినాదం):**

పెద్దపల్లి జిల్లా మంథని సివిల్ ఆస్పత్రిలో నెలకొన్న పరిస్థితులపై రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పేరుకు 50 పడకల సౌకర్యం ఉన్నట్లు ప్రచారం తప్ప రోగులు పెరిగితే వరండాలే దిక్కవుతున్నాయి. దీనివల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారు. మంథని సివిల్ ఆస్పత్రి లో వార్డుల చుట్టూపిచ్చి మొక్కలతో అశుభ్రత నెలకొంది. ఆస్పత్రి భవనం పైన అశుభ్రత నెలకొన్నది. ఈ నేపధ్యంలో దోమల బెడద పెరిగింది.

# పారదర్శకంగా.. వేగంగా భూసేకరణ

**మొదటిపేజీ తరువాయి**

భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్





మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

## రామగుండం నగరాన్ని
# మోడల్ సిటీగా మారుస్తాం..

**గోదావరిఖని, ఆగస్టు21(నినాదం):** రామగుండం నగరాన్ని మోడల్ సిటీ గా మారుస్తామని ఐ టి పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు . టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 29. 5 కోట్లతో లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్ , మేదరి బస్తీ , ఉల్లి గడ్డల బజార్ తదితర ప్రాంతాల్లో రోడ్లు , భూ గర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ , వీధి దీపాలు ఏర్పాటు చేసే అభివృద్ధి పనులకు బుధవారం గోదావరి ఖని కళ్యాణ్ నగర చౌరస్తాలో ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధి , కనీస వసతుల కల్పన , నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా స్థానిక ఎం ఎల్ ఎ . ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్య వ్యాపార కూడలి లక్ష్మీ నగర్ వ్యాపారస్థులకు భద్రత , భరోసా కల్పించడంలో సహకరిస్తున్నామని అన్నారు.. ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులను ఆషామాషీగా తీసుకుండా ప్రజలకు , వ్యాపారులకు ఇబ్బంది కలగని రీతిలో నిర్వహించాలని అన్నారు. లకహమీ నగర్ లో గజిబిజీ గా ఉన్న విద్యుత్ తీగలను క్రమబద్దీకరించాలని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా స్మార్ట్ పార్కింగ్ వ్యవస్థ లక్ష్మీ నగర్ లో ఏర్పాటు చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడంలో భాగంగా సింగపూర్ కు చెందిన ఒక ప్రవేటు సంస్థ సహకారంతో స్థానికంగా రూరల్ టెక్నాలజీ సెంటర్ నెలకొల్పనున్నామని వెల్లడించారు . రామగుండంలోని పాత 63 మెగా వాట్ల పవర్ ప్లాంట్ స్థానంలో కొత్తగా 800 మెగా వాట్ల సామర్థ్యంతో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు. రామగుండం నగరానికి కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా మంజూరు చేయించేందుకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ కృషి చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ స్థానిక ఎం



ఎల్ ఎ రాజ్ ఠాకూర్ ప్రభుత్వ పెద్దలతో ప్రేమతో పోరాడి అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయించుకుంటున్నారని అన్నారు. రామగుండం అభివృద్ధి బాట పట్టిందని త్వరలో నగర ముఖచిత్రం మారిపోనుందని అన్నారు. చేపట్టిన పనులు అధికారులు వేగంగా పూర్తి చేస్తే తాము మరిన్ని నిధులు తీసుకువస్తామని అన్నారు.

రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు లక్ష్మీ నగర్ అభివృద్ధికి పోరాటం చేశామని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు చేపడతామని హామీ ఇచ్చామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 100 కోట్లు మంజూరు కాగా సుమారు 36 కోట్లు నాలుగు డివిజన్ లలో విస్తరించి ఉన్న ముఖ్య వ్యాపార కూడలి లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ , మేదరి బస్తీ , ఉల్లి గడ్డల బజార్ అభివృద్ధికే ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నగర అభివృద్ధికి ఎల్ల వేళలా సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాను స్మార్ట్ జిల్లాగా తీర్చి దిద్దడానికి మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే క్రమంలో రూ 2.5 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు , 800 మెగా పవర్ ప్లాంట్ , రూ 100 కోట్లతో సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ , క్రీడా మైదానాలు , శ్మశాన వాటికల అభివృద్ది తదితర పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. అంతర్గాం , పాల కుర్తిలలో ప్రతిపాదించిన అన్ని పనులు పూర్తి చేసి రామగుండం నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మినిమమ్ వేజ్ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్ , పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ , కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , గణముక్కుల మహాలక్ష్మి తిరుపతి , పొన్నం విద్యా లక్ష్మణ్ , దుబాసీ లలితా మల్లేష్ , ధరణి స్వరూప జలపతి, మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , అడ్డాల స్వరూపా రామస్వామి , ముస్తఫా , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , సలీం , పెద్దెల్లి ప్రకాష్ , నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , ఇ ఇ రామన్ , డి ఇ ఇ జమీల్ తదితరులు పాల్గొన్నారు.





## రుణమాఫీపేరుతో రైతులకు
# కుచ్చుటోపీ

**హైదరాబాద్,ఆగస్ట్21(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్ధసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ..గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించు కోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడిరచారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్

**మొదటిపేజీ తరువాయి**

దీంతో.. కేంద్రం హైలర్ట్ ప్రకటించింది. ఎయిర్‌పోర్టులు, దేశ సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు చేపడుతోంది. ఎంపాక్స్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఊరటనిచ్చే విషయం చెప్పింది. కోవిడ్‌లా... మంకీపాక్స్ ప్రమాదకర వైరస్ కాదని తెలిపింది. ఈ వైరస్ వ్యాపిని నియంత్రించే అవకాశాలు ఉన్నాయిని చెప్పింది. కోవిడ్ సమయంలో వ్యవహరించినట్టే.. ఎంపాక్స్ విషయంలోనూ అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని.. వైరస్ వ్యాప్తిని కట్టడి చేయగలిగితే.. ఎంపాక్స్‌ను కూడా తరిమేయొచ్చని చెప్పింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. మంకీపాక్స్ లక్షణాలతో వచ్చే ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. దేశంలో ఎంపాక్స్ కేసులు బయటపడితే.. చికిత్స కోసం మూడు ఆస్పత్రులను నోడల్ వైద్య కేంద్రాలుగా ప్రకటించారు. వాటిలో ఢల్లీలోని రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రి ఒకటి. రెండోది సఫ్దర్‌గంజ్ ఆస్పత్రి, మూడోది లేడీ హార్డింగ్ హాస్పిటల్. ఈ ఆస్పత్రుల్లో.. మంకీపాక్స్‌కు చికిత్స అందించనున్నారు. అందు కోసం ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

రాష్ట్రాల్లోనూ నోడల్ కేంద్రాలను గుర్తించి... ఎంపాక్స్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. భారత్ దేశంలో గతంలో ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. అయితే... ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతున్న ఈ దశలో కొత్తగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. గత ఏడాది జులై నాటికి.. దేశంలో 27 మంకీపాక్స్ కేసులు ఉన్నాయని... పార్లమెంట్‌లో నాటి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సింగ్ బఘేల్ ప్రకటించారు. ఈ 24లో... 15 కేసులు ఢిల్లోలో... 12 కేసులు కేరళలో ఉన్నట్టు చెప్పారు. అయితే... ఇప్పుడు మళ్లీ వైరస్ విజృంభిస్తోంది. ఎంపాక్స్ ప్రమాదకరంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ క్రమంలో.. దేశంలో మళ్లీ ఎంపాక్స్ కేసులు విజృంభించే అవకాశాలు ఉన్నాయి. అందుకే కేంద్రం అలర్ట్ అయ్యింది. వ్యాధి లక్షణాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని... వైరస్‌ను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఫోకస్ పెట్టింది. దేశంలో వైరస్ వ్యాపి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికుల ట్రావెల్ హిస్టరీని నమోదు చేయడం చాలా అవసరం. ముఖ్యంగా.. ఎంపాక్స్ కేసులు ఎక్కువగా ఉన్న దేశాల నుంచి వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వాళ్లలో ఎవరికైనా ఎంపాక్స్ లక్షణాలు అంటే... జ్వరం, ఒంటిపై దద్దర్లు వంటివి ఉన్నాయేమో టెస్ట్ చేయాలని. అందుకు.. ఎయిర్‌పోర్టుల్లో టెస్టింగ్ సెంటర్లు పెంచాలి. మంకీపాక్స్ సోకిన వాళ్లకు కనిపించే ముఖ్యమైన లక్ష్యం ఒంటిపై దద్దుర్లు. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, వెన్నునొప్పి, మనిషి బలహీనపడటం, రోగ నిరోధక శక్తి తగ్గడం వంటివి ఉంటాయి. ఒంటిపై దద్దుర్లు పండుగా మారి... చీముతో నిండిన గాయంగా మారుతుంది. పుండ్ల మానిపోయి కొత్త చర్మం ఏర్పడే వరకు.. ఈ వ్యాధి ఇతరకు వ్యాపించే అవకాశం ఉంటుంది. కొంతమందిలో ఒంటిపై దద్దుర్లు ముందుగా కనిపిస్తే... మరి కొందరిలో మరో లక్ష్యం బయటపడుతుంది.

వ్యాధి సోకిన వారికి సన్నిహితంగా ఉంటే... వారిలో వారం రోజుల్లో వైరస్ లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో 21 రోజుల్లో కూడా కనిపించవచ్చు. వైరస్ సోకిన తర్వాత రెండు నుంచి నాలుగు వారాల పాటు.. వ్యాధి లక్షణాలు ఉంటాయి.



# సత్తాకు ఇది నిదర్శనం

ఈ ఘనత సాధించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బీఐలో ఆయన నాయకత్వానికి ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్రస్థానం దక్కింది. గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బీఐ వెల్లడిరచింది. ఏ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏ? రేటింగ్ పొందిన కేంద్ర బ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.

# దేశంలో జనగణనకు రంగం సిద్ధం

అప్పటి నుంచి పలు కారణాలతో జన గణన వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే నెల నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిరచాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడిరచాయి. జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని.. 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ అధికారులు తెలిపారు. అయితే.. దీనిపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, గణాంకాల శాఖ నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు. జనగణన, జాతీయ జనాభా నమోదు పక్రియ కోసం ఈసారి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువే. 2021`2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ఇక జన గణన ఆలస్యంపై పలువురు నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇతర గణాంక సర్వేల నాణ్యతపై ఇది ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం చాలా వాటికి 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ఇక గత ఏడాది ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం.. జనాభా విషయంలో చైనాను భారత్ అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది. 1950లో ఐరాస జనాభా సమాచారాన్ని వెల్లడిరచడం మొదలుపెట్టిన తర్వాత ప్రపంచ జనాభా జాబితాలో భారత్ తొలిసారిగా ప్రథమ స్థానంలో నిలిచింది.

# కాశ్మీర్ ఎన్నికలపై బిజెపి దృష్టి

న్యూఢిల్లీ, నినాదం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలిదశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జ్‌లుగా నియమించారని.. నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మాధవ్ 2014`20 కాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూ కశ్మీర్, అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల రాజకీయ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనది. సెప్టెంబర్ 26, 2020న పునర్వ్యవస్థీకరణలో భాగంగా బీజేపీ ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించింది.

## వెలుగులోకి వస్తున్న
# కాలేజీ మాజీ చీఫ్ అక్రమాలు

**కోల్‌కతా, నినాదం:** కోల్‌కతాలో ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాల ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటన నేపథ్యంలో వైద్య కళాశాల మాజీ చీఫ్ సందీప్ ఘోష్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. హత్యాచార ఘటన నేపథ్యంలో ఆయన ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వైద్యురాలి ఘటనలో ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడటమే కాకుండా.. బయోమెడికల్ వ్యర్థాలు, వైద్య సమగ్రిని కూడా ఇతర దేశాలకు రవాణా చేసి సొమ్ము చేసుకున్నట్లు ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్ అలీ తాజాగా ఆరోపించారు. సందీప్ ఘోష్ క్లెయిమ్ చేయని మృతదేహాలను విక్రయించడం సహా అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలు వెల్లడిరచారు. అక్తర్ అలీ గతేడాది వరకూ ఆర్‌జీ కార్ కళాశాలలోనే పనిచేసి ప్రస్తుతం ముర్షిదాబాద్ డిప్యూటీ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నారు. అయితే, సందీప్ ఆగడాలపై ఉన్నతాధికారులకు గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆయన తాజాగా వెల్లడిరచారు. ఆసుపత్రిలో వినియోగించిన సిరంజ్‌లు, సెలైన్ బాటిల్స్, రబ్బర్ గ్లౌజులు వంటి బయోమెడికల్ వ్యర్థాలు ప్రతీ రెండ్రోజులకు 500 కిలోల వరకూ పోగెయ్యేవని తెలిపారు. వాటిని ఇద్దరు బంగ్లాదేశీవాసుల సాయంతో బంగ్లాదేశ్‌కు రవాణా చేసి రీసైక్లింగ్ చేయించేవాడని పేర్కొన్నారు. సందీప్ చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి రాష్ట్ర విజిలెన్స్, ఏసీబీ, హెల్త్ డిపార్ట్‌మెంట్స్‌కు తాను గతంలోనే ఫిర్యాదు చేసినట్లు అక్తర్ అలీ తెలిపారు. దీంతో మాజీ ప్రిన్సిపల్‌పై విచారణకు కమిటీని ఏర్పాటు చేశారని, అందులో తాను కూడా సభ్యుడినని చెప్పారు. ఈ విచారణలో సందీప్ దోషిగా తేలినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. సందీప్ ఘోష్‌పై రాష్ట్ర ఆరోగ్యశాఖకు విచారణ నివేదికను సమర్పించినట్లు చెప్పారు. అయితే, అదే రోజు తనపై బదిలీ వేటు వేశారని అలీ పేర్కొన్నారు. 'నేను సందీప్‌పై విచారణ నివేదిక సమర్పించాను. ఇక అదే రోజు నన్ను ఆర్‌జీ కార్ ఆసుపత్రి నుంచి బదిలీ చేశారు. ఈ కమిటీలోని మిగిలిన ఇద్దరు సభ్యులను కూడా బదిలీ చేశారు. అతని నుంచి విద్యార్థులను రక్షించేందుకు నేను చేయగలిగినదంతా చేశాను. అయితే, ఆ ప్రయత్నంలో విఫలమయ్యానని అలీ వివరించారు.

# అమెరికాలో భారతీయ డాక్టర్ వికృతచేష్టలు

చిన్నారులు, మహిళల నగ్న చిత్రాలు రికార్డ్
అరాచకాలు వెలుగులోకి రావడంతో అరెస్ట్

వాషింగ్టన్: అమెరికాలో ఓ భారతీయ వైద్యుడు వికృత చేష్టలకు పాల్పడ్డాడు. గత కొన్నేళ్లుగా చిన్నారులు, మహిళల నగ్న చిత్రాలు, వీడియోలను రహస్యంగా రికార్డ్ చేశాడు. ఎట్టకేలకు భార్య ఫిర్యాదుతో అతడి అరాచకాలు వెలుగులోకి రావడంతో ఇటీవల ఆక్లాండ్ కౌంటీ పోలీసులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన ఒయిమెయిర్ ఎజాజ్ 2011లో వర్క్ వీసాపై అమెరికా వెళ్లాడు. తొలుత కొన్నేళ్ల పాటు అలబామాలో నివాసమున్న అతడు 2018లో మిషిగాన్‌కు మకాం మార్చాడు. ఓ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని పలు ఆసుపత్రుల్లో ఫిజీషియన్‌గా పని చేస్తున్నాడు. అయితే, గత కొన్నేళ్లుగా అతడు లైంగిక దారుణాలకు పాల్పడ్డాడు. తాను పనిచేసే చోట ఆసుపత్రి గదులు, బాత్రూమ్‌లు, చేజింగ్ ఏరియా వంటి ప్రదేశాల్లో రహస్యంగా కెమెరాలు పెట్టి అనేక మంది మహిళలు, చిన్నారుల నగ్న వీడియోలను రికార్డ్ చేశాడు. మహిళలు స్పృహలో లేనప్పుడు వారిపై అభ్యంతరకంగా ప్రవర్తించి ఆ దృశ్యాలను రికార్డ్ చేసేవాడు. ఆసుపత్రుల్లో పేషెంట్లను కూడా లైంగిక వేధించేవాడని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అతడి భార్యకు ఈ విషయం తెలియడంతో ఆ వీడియోలను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆగస్టు 8న పోలీసులు అతడిని అరెస్టు చేశారు.

# దోమల బెడదాయె.. కునుకు కరవాయె


## మంథని సివిల్ ఆస్పత్రిలో లోపించిన పరిశుభ్రత - వార్డుల చుట్టూ పిచ్చి మొక్కలు - రోగుల వెంట వచ్చిన వారికి అనారోగ్యం


మంథని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 21(నినాదం):** నేను జ్వరం, కాళ్ల నొప్పులతో మూడు రోజుల క్రితం మంథని సివిల్ ఆసుపత్రికి వచ్చాను. ఇక్కడ నెలకొన్న అశుభ్రత, దోమల బెడద వల్ల వెంట వచ్చిన నా భార్య కూడా జ్వరం బారిన పడింది. టాయిలెట్స్‌లో అడుగుపెట్టలేని పరిస్థితి తప్పని సరి పరిస్థితుల్లో ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోంది. రాత్రివేళ దోమల బెడదతో జాగారం చేయాల్సి వచ్చింది. రాత్రివేళ వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది పేద రోగులే. ఆసుపత్రిలోనే అనారోగ్యం కలిగించే పరిస్థితులు ఉంటే ఎలా? మంథని మండలం లక్కేపూర్ కు చెందిన వెంకటేశ్ అనే పేషెంట్ ఆవేదన ఇది. నేను జ్వరంతో బాధపడుతూ శనివారం ఆస్పత్రిలో చేరాను. డాక్టర్లు బెడ్ వద్దకు రావడం లేదు. వారు కూర్చున్న చోటికి మమ్మల్ని రమ్మంటున్నారు. అనారోగ్యంతో ఉన్న తాము డాక్టర్ వద్దకు వెళ్లి ఓపిక ఉండడం లేదు. రాత్రిపూట డాక్టర్లు, సిబ్బంది పట్టించుకోవడం లేదని మంథని మండలం రచ్చపల్లికి చెందిన కోండ్ర ఓదెలు తెలిపారు.పెద్దపల్లి జిల్లా మంథని సివిల్ ఆస్పత్రిలో నెలకొన్న పరిస్థితులపై రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంథని, ముత్తారం, రామగిరి, మల్హర్, కమాన్పూర్ మండలాలకు పెద్దదిక్కుగా ఉన్న ఆస్పత్రికి నిత్యం వందల సంఖ్యలో పేషెంట్లు వస్తున్నారు. జ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో రోజూ పదుల సంఖ్యలో ఇన్ పేషెంట్లుగా చేరుతున్నారు. పేరుకు 50 పడకల సౌకర్యం ఉన్నట్లు ప్రచారం తప్ప రోగులు పెరిగితే వరండాలే దిక్కవుతున్నాయి. దీనివల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారు.

**ఆసుపత్రి లోపల.. బయట అశుభ్రతే..** మంథని సివిల్ ఆస్పత్రి లో వార్డుల చుట్టూ పిచ్చి మొక్కలతో అశుభ్రత నెలకొంది. ఆస్పత్రి భవనం పైన అశుభ్రత నెలకొన్నది. ఈ నేపధ్యంలో దోమల బెడద పెరిగింది, అధికారులు పట్టించుకోవడం లేదని రోగులు తెలిపారు వర్షాకాలం కావడంతో పిచ్చి మొక్కలు దోమలకు ఆవాసంగా ఉన్నాయి. రాత్రివేళ దోమలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దుప్పటి కప్పుకుంటే ఉక్కపోత సమస్య ఉంటుందని తెలిపారు. ఫ్యాన్ గాలి సక్రమంగా రావడం లేదని చెప్పారు. మరోవైపు ఆస్పత్రిలో పైరేట్లో అశుభ్రంగా మారాయి. వీడిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో వాటిలోకి వెళ్లడానికి జంకాల్సి వస్తుందని పలువురు రోగులు తెలిపారు. గత్యంతరం లేక ముక్కు మూసుకుని టాయిలెట్లలోకి వెళ్లాల్సి వస్తుందని అసంతృప్తి వెలుబుచ్చారు. ఆస్పత్రిలో పారిశుధ్య సేవలు కోసం నెలకు కాంట్రాక్టర్ కు బెడ్ కు రూ.7500 ల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. కాగా పారిశుధ్య సేవలు లోపించి రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అశుభ్రత లేకుండా చర్యలు : రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెంట్**
కాంట్రాక్టర్ పట్టించుకోని కారణంగానే ఆస్పత్రిలో పరిశుభ్రత లోపించింది. వార్డులతోపాటు టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటాం. వార్డుల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను మున్సిపల్ సిబ్బందితో తొలగిస్తాం. బ్లీచింగ్ పౌడర్ చల్లించి, ఫాగింగ్ చేయిస్తాం. వైద్యులు, సిబ్బంది రోగులకు సక్రమంగా సేవలు అందించేలా చూస్తాం.


ఆసుపత్రి చుట్టూ అశుభ్రత

## భూసేకరణలో ప్రజలు ఎలాంటి సమస్యలకు ఆస్కారం ఉండకూడదు



**మంచిర్యాల టౌన్ ఆగస్టు 21 (నినాదం న్యూస్):** నాగపూర్ నుండి విజయవాడ వరకు ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన జాతీయ రహదారి 163 (గ్రీన్ ఫీల్డ్) సంబంధించి భూ సేకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి జాతీయ రహదారి 163 కు సంబంధించి భూ సేకరణలో భాగంగా రహదారి నిర్మించే జిల్లాలకు సంబంధించిన జిల్లాల కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులతో భూసేకరణ అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా నాగపూర్ నుండి విజయవాడ వరకు నిర్మించే జాతీయ రహదారి 163 లో మంచిర్యాల నుండి ఖమ్మం వరకు నిర్మించే జాతీయ రహదారికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ క్రమంలో భూములు కోల్పోయిన వారికి జాతీయ రహదారుల చట్టం ప్రకారం పరిహారం నిర్ధారించాలని, మంచిర్యాల జిల్లాలో 110.6 హెక్టార్లకు గాను 83.05 హెక్టార్ల భూమి అప్పగించబడి ఇంకా 27.59 హెక్టార్ల భూమి రావలసి ఉందని తెలిపారు. 12.81 హెక్టార్ల భూమికి సంబంధించిన పరిహారం అందించగా అధిక పరిహారం కోసం తిరిగి ఇవ్వడం జరిగిందని, 5.33 హెక్టార్ల భూమి వివరాలు భూమిరాశి పోర్టల్ లో నమోదు చేయవలసి ఉందని, ప్రక్రియ పూర్తి అయిన వెంటనే పరిహారం అవార్డు అందించడం జరుగుతుందని తెలిపారు. 6.5 హెక్టర్ల ప్రభుత్వ భూమి ఉందని, 2.8 హెక్టర్ల గ్రామ భూమికి సంబంధించి పరిహారం ఇవ్వవలసి ఉందని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఆర్బిట్రేషన్ పరిహారం నిర్ణయించే అధికారం జిల్లా కలెక్టర్ కు మాత్రమే ఉంటుందని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భూ సేకరణ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163 విస్తరణలో భాగంగా జిల్లాలో రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణలో ప్రభుత్వ విధి విధానాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు : డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, (నినాదం న్యూస్)** : తార్నాక డివిజన్ పరిధిలో ఇటీవల అకాల వర్షాల కారణంగా కొన్ని పెద్ద వృక్షాలు నేలకు కుంగిపోయాయి. ఈ సందర్భంగా ప్రజల భద్రత దృష్టిలో పెట్టుకొని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముందుచూపుగా చొరవ తీసుకున్నారు. అధికారులతో కలిసి, విద్యుత్ దీపాలకు, మరియు వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనిని విజయవంతంగా నిర్వహించారు. ఈ చర్యల ద్వారా, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.



## స్వీపర్లే వైద్యులుగా జిజిహెచ్‌లో విధుల నిర్వహణ

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 21 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణం ప్రాంతంలో నెలకొని ఉన్న జి జి హెచ్ ప్రభుత్వ ఆసుపత్రి పేద ప్రజల వైద్యం కోసమని పనిచేయవలసి ఉండగా, ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్య యంత్రాంగం పూర్తిగా విఫలమయింది. ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వచ్చే పేద ప్రజలు ముందుగా ఔట్ పేషెంట్ సేవల కోసం వారి వివరాలు నమోదు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎందుకంటే నిరుపేద ప్రజలు అత్యధిక సంఖ్యలో ప్రస్తుత వర్షాకాలంలో వివిధ రోగాలు సంక్రమించి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం రాక తప్పడం లేదు. ఎందుకంటే నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకునే పరిస్థితి ప్రైవేట్ హాస్పిటల్లో ఉండదు. పేద ప్రజల రక్తాన్ని పిల్చే జలగల్లా వారి ఫీజుల భారాలు ఉంటాయి. ఔట్ పేషెంట్లు వివరాలను నమోదు చేసుకునే క్రమంలో వివరాలు నమోదు చేసుకున్న జి జి హెచ్ ఆసుపత్రి సిబ్బంది పైరవీలకు తావిస్తున్నారు. ఎందుకంటే క్యూ లైన్ పాటించని వారికి పైరవీలు చేస్తూ క్యూలైన్లోని వేచి ఉన్న ప్రజలకు నిరీక్షణ తప్పడం లేదు.ఎంతో కష్టపడి వేచి చూసి వారి వివరాలు నమోదు చేసుకుంటే కానీ వైద్యులు సేవలదించే పరిస్థితి లేదు. వైద్యులను రోగులు కలిసే క్రమంలో వేచి చూడాల్సిన పరిస్థితి, ఎందు కంటే వైద్యులు తక్కువ సంఖ్యలో ఉండడం వలన ఈ పరిస్థితి రోగులు ఎదురుకోవాల్సి వస్తుంది. రోగులకు అనుకొని పరిస్థితులు ఎముకలు విరగడం వారికి వైద్యులు ఎక్స్రే తీసుకోమని రిఫరల్ చేయడం తో, రోగులు ఎక్స్రే కోసం గంటల తరబడి ఎదురు చూడక తప్పడం లేదు ఎందుకంటే ఎక్స్రే టెక్నీషియన్లు సైతం ఒకరు ఇద్దరు తప్ప రోగుల అవసరం నిమిత్తం వారిని నియమించిన పాపానపోలేదు. అంతేకాకుండా ఔషధాలు సైతం రోగులకు సరిపడ మందులు లేకపో వడం బాధాకరం. ఇంకా జిజిహెచ్ ఆసుపత్రిలో ఇలాంటి తప్పిదాలు ఎన్నో జరుగుతున్నాయి. ఉదా హరణకు ఎముకలు విరిగిన రోగులకు వైద్యులు పట్టీలు వేయవలసి ఉంటుంది కానీ వైద్యులు వారి విధులను గాలికి విడిచి, ఆసుపత్రిలో స్వీపర్లుగా పనిచేసే వారికి వైద్యులు వారి విధులు కేటాయిస్తూ వారితో రోగులకు పట్టిలు కట్టిస్తున్నారు.



ఇలాంటి తప్పిదాలు వైద్యులు కావాల్సి కొని చేస్తున్న ఆసుపత్రి సూపరండెంట్ సక్రమంగా విధులు నిర్వర్తించిన వైద్యులపై ఆయన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులలో నిరుపేద ప్రజలు వారి రోగాలు నయం చేసుకోవడానికి అయి ప్రభుత్వ ఆస్పత్రి పై నమ్మకంతో వస్తున్న ప్రజలను వైద్యులు మోసం చేస్తున్నారు. జి జి హెచ్ ఆసుపత్రి సూపరండెంట్ ఆయన కింది స్థాయి వైద్యులకు వంతపడుతూ భజన చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని తెలిసింది. ఇప్పటికైనా జిల్లా పాలనాధికారి జిజిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రి పై దృష్టి పెట్టి నిరుపేద ప్రజలకు సక్రమంగా వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం.

## ఆదాయంలో హుజురాబాద్ ఆర్టీసీ డిపో రాష్ట్రంలో ద్వితీయ స్థానం

### రాఖీ పండుగ సందర్భంగా రికార్డ్ సృష్టించిన ఆర్టీసీ

**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం న్యూస్)** రాఖీ పౌర్ణమి తో పాటు వరుస సెలవులు రావడం ఆర్టీసీకి వరంగా మారింది. రాఖీ పండుగ రోజున హుజురాబాద్ డిపో బస్సులు 28380 కి.మీ ప్రయాణించి రూ 23,89,056 ఆదాయంతో, రూ .148 ఓ ఆర్ 84.18 రూపాయల ఇపికెతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో హుజురాబాద్ డిపో ద్వీతీయ స్థానం నిలవడానికి కృషి చేసిన కార్మికులను డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్ పేరుపేరున అభినందనలు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు అందరూ ఐక్యంగా కలిసి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనడానికి రాఖీ పండుగ ఆదాయం పోగు చేయడమే ఉదాహరణగా నిలిచిందని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందిస్తూ ఆర్టీసీది లాభాల దిశలో పయనించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆర్టీసీ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని వారి సహాయ సహకారాలతోనే ఇదంతా సాధ్యమైందని ఆయన తెలిపారు.



ప్రజలు కూడా ప్రైవేటు వాహనాలను కాదని ఆర్టీసీ సేవలు వినియోగించుకోవడం సంతోషకరమని ఆయన తెలిపారు.

## ప్రాణాలను పణంగా పెట్టి విధులకు హాజరైన ఉపాధ్యాయులు



**ఉండవెల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బుధవారం తెల్లవారుజామున నుంచి ఉండవెల్లి మండలంలోని మెన్నిపాడు వాగుకు వరద భారీగా రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఉదయం విధులకు హాజరయ్యేందుకు వచ్చిన మెన్నిపాడు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాధ, ఉపాధ్యాయుడు ప్రభాకర్ వాగు ఉధృతిని చూసి అక్కడే ఆగిపోయారు. గ్రామస్తులు, విద్యార్థుల సహకారంతో ఉపాధ్యాయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి వాగును దాటారు. అనంతరం స్కూల్‌కు చేరుకొని విద్యార్థులకు పాఠాలు బోధించారు. విధులపై అంకితభావం ఉన్న ఉపాధ్యాయులను గ్రామస్తులు కృతజ్ఞతలతో ముంచెత్తారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వాగుపై హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం

### పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య, తెలుగు ఉపాధ్యాయురాలు కే.అర్చన

**మెదక్, వెల్దుర్తి (నినాదం న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య, తెలుగు ఉపాధ్యాయురాలు కే. అర్చన చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రతి రోజు బడికి వచ్చే విద్యార్థులకు 9వ తరగతి క్లాస్ టీచర్ కే. అర్చన గారు. బహుమతులు ప్రధానం చేయడం, విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని ఈ సందర్భంగా అభినందించారు. క్లాస్ టీచర్ కే. అర్చన మాట్లాడుతూ నేను పర్యవేక్షిస్తున్న తరగతిలో





విద్యార్థులు ఎంతమంది క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతున్నారో వాళ్లందరికీ చిన్న చిన్న బహుమానాలు ప్రధానం చేస్తుం టాను. అందువల్ల విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావడంతో హాజరు శాతం పెరుగుతుందని అన్నారు. ప్రతి నెల హాజరశాతం ఎక్కువ ఉన్న విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు బహుమానంగా అంద జేస్తుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఎసిపిసి-గన్‌ఫౌండ్రీ, మెజ్జనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, అబిడ్స్, హైదరాబాద్-500001.

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు)
ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత & హామీదారు బ్యాంకు నుండి వారు పొందిన రుణ సదుపాయములపై అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణములు **నిరర్థక ఆస్తులు** (ఎన్‌పిఎ)గా వర్గీకరించడమైనది. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఆఖరిగా తెలియజేసిన చిరునామాలపై వారికి నోటీసు జారీ చేసినారు. కాని అవి బట్వాడ కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున ఈ బహిరంగ నోటీసు రూపములో వారికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు/నోటీసు తేదీ/ఎన్‌పిఎ తేదీ | ఆస్తుల వివరాలు/చర్యలు అమలు చేయబడనున్న సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా | బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి, తండ్రి: శ్రీ ఎస్. కొండా రెడ్డి మరియు శ్రీమతి చిర్ర మమత, భర్త: ఎస్. వెంకటేశ్వర్ రెడ్డి, ఇం.నెం. 7-3-155పి & 158/పి, తిరుమల గార్డెన్స్, బండ్లగూడ జాగీర్, బచ్‌పన్ స్కూల్ దగ్గర, హైదరాబాద్-500086. **ఆఫీసు చిరునామా:** శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి, అట్లాస్ స్మార్ట్ ఐఎంఎస్ ఇండియా లిమిటెడ్, బ్లాక్-ఎ, వింగ్-2, లెవెల్-5, సైబర్ గేట్‌వే, హైటెక్ సిటీ, హైదరాబాద్-500081. ఖాతా నెంలు. 40136758304, 40153906294, 40139192174 బ్రాంచ్: శంషాబాద్ (20802) డిమాండ్ నోటీసు తేది: 08.08.2024 ఎన్‌పిఎ తేది: 06.08.2024 | శ్రీ ఎస్. వెంకటేశ్వర్ రెడ్డి, తండ్రి: ఎస్. కొండా రెడ్డి మరియు శ్రీమతి మమతా రెడ్డి, భర్త: ఎస్. వెంకటేశ్వర్ రెడ్డి పేరున ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము గండిపేట్ వద్ద రిజిస్టర్ చేయబడిన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5667/2017, తేది: 28.08.2017 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండి పేట్ మం॥ (ఇంతకుముందు రాజేంద్రనగర్ మం॥), బండ్లగూడ జాగీర్ గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ వద్ద సర్వే నెం. 9లో మొత్తం 174 చ॥గ॥లు లేదా 145.46 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 158/భాగము మరియు ప్లాట్ నెం. 155/భాగములో నిర్మించబడిన (ప్రస్తుతం ఇం.నెం. 7-3-155/పి & 158/పి) గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 158/భాగము మరియు ప్లాట్ నెం. 155/భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం. 157, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 158/భాగము. | 08.08.2024 నాటికి రూ. 66,66,705/- + దానిపై వడ్డీ, చార్జీలు & అనుషింగిక ఖర్చులు మొ॥గు॥ కలుపుకొని |

తదుపరి చర్యలను తీసుకొనుటకు పూర్వము ప్రత్యామ్నాయముగా ఈ నోటీసు జారీ చేయడమైనది. కావున పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (ఎప్పుడైతే వర్తించునో అప్పుడు)లను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తమును చెల్లించమని కోరుతూ, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును.
**తేది: 21.08.2024, ప్రదేశం: హైదరాబాద్,** **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**U GRO CAPITAL LIMITED**
4వ అంతస్తు, టవర్ 3, ఈక్వినాక్స్ బిజినెస్ పార్క్, ఎల్‌బిఎస్ రోడ్, కుర్లా, ముంబయి-400070

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని ("రూల్స్") నిబంధనల క్రింద. సదరు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకొంటూ, **UGRO క్యాపిటల్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుంచి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసినారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీసును నివారిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా నమ్ముతున్నారు. అందువలన నిబంధనల ప్రకారం డిమాండ్ నోటీసు అతికించడం మరియు ప్రచురణ ద్వారా దానిని అందజేయుచున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీత(ల) పేరు & LAN | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం |
|---|---|
| 1. ఓంకారేశ్వర ఫిష్ ఫార్మ్ 2. వెంకట్ రావ్ వల్లెపు 3. వల్లెపు రాజేశ్వరి LAN: UGSIDMS0000008888 | డిమాండ్ నోటీస్ తేది: 02.08.2024 తేది: 02.08.2024 నాటికి మొత్తం రూ.21,97,630/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల ముప్పై మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ

**కుడవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సిద్దిపేట్ జిల్లా, అక్బర్‌పేట్-భూమ్‌పల్లి మండలం, కుడవెల్లి శివారు వద్ద ఉన్న 605.00 చ.గ.లు లేదా (505.84) చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.52/3/2/1/1 గల తనఖా పెట్టిన ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: మోనో సుజాత యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: వల్లెపు రాజేశ్వరి యొక్క ఖాళీ ప్రదేశం మరియు దారి 9', తూర్పు: బండి కిస్టాగౌడ్ యొక్క గుడిసె, పడమర: కుంట కాలువ.**


రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను పాటించాల్సిందిగా మరియు అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లింపు వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ, ఆలస్య చెల్లింపు జరిమాన, బౌన్స్ చార్జీలు, ఖర్చులు, వ్యయాలు మొదలైన వాటితో పాటు ఈ ప్రచురణ తేది నుంచి చెల్లించవలసిందిగా సూచించడమైనది. **UGRO క్యాపిటల్ లిమిటెడ్ మరియు పూనావాల ఫిన్‌కార్ప్ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం **UGRO క్యాపిటల్ లిమిటెడ్** వద్ద రుణగ్రహీత(ల)చే తనఖాపెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(ల) అయిన స్థిరాస్తి(ల)పై సెక్యూర్డ్ రుణము అని రుణగ్రహీత(లు) గమనించవలెను. ఒకవేళ రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా తమ రుణ బాధ్యతలను తీర్చడంలో విఫలమైన సందర్భములో, రుణగ్రహీత(ల) రుణ ఖాతాలో ఉన్న బకాయిలను వసూలు చేసుకొనుటకు చట్టం మరియు అందులోని నిబంధనల క్రింద లభించే ఏదేని ఇతర పరిష్కారాన్ని కోరడం ద్వారా లేదా అమ్మకం ద్వారా బదిలీతో సహా అయితే పరిమితం కాకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను **UGRO క్యాపిటల్ లిమిటెడ్** వినియోగించుకొనుటకు హక్కు కలిగి ఉంటుంది. అమ్మకం లేదా బదిలీ అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు కూడా **UGRO క్యాపిటల్ లిమిటెడ్** అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత, **UGRO క్యాపిటల్ లిమిటెడ్‌**కు రుణగ్రహీత(ల)చే చెల్లించబడే బకాయిలను కవర్‌చేసేందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) విలువ సరిపోయినంతగా లేని సందర్భంలో, మిగిలిన బకాయిలను వసూలుచేయుటకు ప్రత్యేకమైన చట్టబద్ధమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు **UGRO క్యాపిటల్ లిమిటెడ్** కలిగియుంది. ఏదేని ఇతర చట్టం క్రింద **UGRO క్యాపిటల్ లిమిటెడ్‌**కు లభించే అన్ని ఇతర పరిష్కారాలను ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విడిపించుకొనుటకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించమని రుణగ్రహీత(ల)ను కోరడమైనది మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కు తదుపరి **UGRO క్యాపిటల్ లిమిటెడ్** నుండి వ్రాత పూర్వక ముందస్తు సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా (సాధారణ వ్యాపార లావాదేవీలు కాకుండా) వాటిని బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన దానిని పాటించకపోతే చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు(ల) కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే వాటిని దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.
ప్రదేశము: తెలంగాణ సం/- కాశీభొట్ల కుటుంబ రాంప్రసాద్ (అధీకృత అధికారి)
తేది: 22.08.2024 U GRO క్యాపిటల్ లిమిటెడ్ (authorised.officer@ugrocapital.com) తరఫున

## ఎస్సి వర్గీకరణ బిల్లు వ్యతిరేక బంద్ ప్రశాంతం



**బెల్లంపల్లి ఆగస్టు 21(నినాదం న్యూస్):** ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధ వారం బెల్లంపల్లి పట్టణంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది.ఈ సందర్భంగా పట్టణంలో పలువురు నాయకులు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి స్థానిక విద్యాసంస్థలు,కిరాణా దుకాణాలు,వ్యాపార సముదాయాలు భారత్ బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్ లు మాట్లాడుతు ఎస్సి వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకమని, దీనివల్ల కులాలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సి వర్గీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు నాయకులు సబ్బని రాజనర్సు,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు దాసరి ప్రతాప్, ప్రధాన కార్యదర్శి పైడిమల్ల చంద్రశేఖర్, కోశాధికారి పట్నం చక్రధర్, నాయకులు ఆసాది మధు, సోతుకు శ్రీనివాస్, మద్దెల గోపి, బండెల మురళి, బట్టల రమేష్, అంగూరి సుభాష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



**మల్యాల, ఆగస్టు 21 (నినాదం న్యూస్)** ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలను సైతం పట్టి పీడిస్తున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపారు. మల్యాల అంగడి బజార్ లో బుధవారం రాత్రి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న సైబర్ నేరాలతో పాటు ఇటీవల మల్యాల మండలం లోని గ్రామాల్లో జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసే వ్యక్తులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు సూచించారు

## పోలీసుల అదుపులో దొంగ.?

### 24 గంటల్లోనే దొంగను పట్టుకున్న జమ్మికుంట పోలీసులు.?

**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం న్యూస్)** జమ్మికుంట పట్టణంలో మంగళవారం స్రవంతి జూనియర్ కళాశాల పక్కన గల గుడివాడ పుల్లారావు బజ్జీల బండి వ్యాపారి ఇంట్లో దొంగతనం జరిగిన సంగతి తెలిసిందే. ఘటన స్థలాన్ని కరీంనగర్ క్లూస్ టీం సీఐ శ్రీధర్ స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వేలిముద్రల నిపుణులు పలు ఆధారాలు సేకరించారు. దొంగతనం జరిగిన ఇంట్లో ఉన్న సి సి టీవీ పుటేజి ఆధారంగా నిందితున్ని స్థానిక పోలీసులు గుర్తించి కస్టడీలోకి తీసుకున్నట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. దొంగతనం చేసిన వ్యక్తి పట్టణంలోని శాలవాడకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తుంది.? నిందితుడు నుండి మరింత సమాచారం రాబట్టడం కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

నినాదం

# సంపాదకీయం

## విగ్రహం
## కోల్పోతున్న నేతలు !

విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుషపదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలను కున్నామని బిఆర్ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్దతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్ఠానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరా గాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్ఎస్ వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేదుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగా సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు. రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు. ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కింది. అదే సందర్భంలో సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి నిగ్రహంతో ఉండాలి. పరుషంగా మాట్లాడడం వల్ల సిఎం హుందాతనాన్ని కోల్పోతారు. ఇదికూడా గమనించాల్సి ఉంది.

# జన్వాడ ఫామ్‌హౌజ్ రగడ



## జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై స్టే నిరాకరణ


### కూల్చివేతలపై హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్ :

జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం.. నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది. హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడిరది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చివేసింది, ప్రతి కూల్చివేతలోనూ నిబంధనలు పాటించారా? దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించారా? అని ప్రశ్నించింది. హైదరాబాద్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఏఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకొని హైడ్రా పనిచేస్తుందన్నారు. స్థానిక సంస్థల ద్వారా నోటీసులు ఇచ్చిన తర్వాతే అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్నామని తెలిపారు. ఈ పిటిషన్‌కు విచారణర్హత లేదని, కొట్టివేయాలని కోరారు. 2014లో జన్వాడలో ఫాంహౌస్ ఏర్పాటు చేశారని, 2019లో ప్రదీప్ ఫామ్‌హౌజ్ కొనుగోలు చేసినట్టు పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు ఫాంహౌస్ ఎందుకు కూల్చాలనుకుంటున్నారు? ఇన్నేళ్లుగా అధికారులకు ఎఫ్‌టీఎల్ గుర్తుకు రాలేదా? అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నోటిఫై చేస్తే ఆ వివరాలు ఇవ్వాలని సూచించింది. ప్రాథమికంగా నోటిఫై చేశామని.. తుది నివేదిక రూపొందించే పనిలో ఉన్నామని ఏఏజీ తెలిపారు. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్‌కు సంబంధించిన వివరాలు కూడా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

## జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్

### పేదల ఇళ్లను కాదు..దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి
### పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి



జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టార్గెట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.



## జన్వాడ ఫామ్ హౌస్ లీజు మాత్రమే

### నాకు పసొంతంగా ఫామ్‌హౌజ్‌లు లేవు
### అది అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా
### మంత్రుల పామ్ హౌజ్‌ల నుంచే కూల్చివేతలు సాగాలి
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్

జన్వాడ ఫామ్ హౌస్ అక్రమంగా ఉంటే కూల్చేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది కేవలం తాను లీజుకు మాత్రమే తీసుకున్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కూల్చివేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో స్పందించారు. తన పేరుతో ఫామ్ హౌస్ లేదని ఆయన స్పష్టం చేశారు. తన మిత్రుడికి చెందిన ఫామ్ హౌస్‌ను తాను లీజుకు తీసుకున్నానని తెలిపారు. గత కొన్ని నెలలుగా తాను అక్కడే నివసిస్తున్నట్లు చెప్పారు. జన్వాడలోని ఈ ఫామ్ హౌస్ నిబంధనల ప్రకారం లేకుంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఈ ఫామ్ హౌస్ నిర్మించి ఉంటే.. దానిని కూల్చివేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని కుండ బద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సీనియర్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ తదితరులకు ఫామ్ హౌస్‌లున్నాయన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ ఎక్కడ ఉందో కూడా తాను చూపిస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్..


ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. పొంగులేటి సోదరుడు ప్రస్తుతం అదే ఫామ్ హౌస్‌లో ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.. తన ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మించారా? అంటూ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లోని కానీ, ఎఫ్‌టీఎల్‌లో కానీ తనకంటూ ఎలాంటి ఫామ్ హౌజ్ లేదు.. మీరు చెప్తున్న ఆ ఫామ్ హౌజ్ తన స్నేహితుడిది అని కేటీఆర్ స్పష్టం చేశారు. తన స్నేహితుడి ఫామ్ హౌజ్ ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉంటే నేనే దగ్గర్నుండి కూలగొట్టిస్తా. నో ప్రాబ్లం.. మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో మంత్రులు, పెద్ద పెద్ద కాంగ్రెస్ నేతలు కట్టిన రాజభవనాల సంగతి ఏంది..? నా స్నేహితుడి ఫామ్ హౌజ్‌ను మరి జూమ్‌లు పెట్టి తీస్తున్నారు.. అవి సోషల్ మీడియాలో కనబడుతున్నాయి. కానీ చెరువుల్లో కట్టుకున్న మంత్రుల ఫామ్ హౌజ్‌ల సంగతి ఏంది..? చెరువుల్లో కట్టుకున్న బడా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హజ్‌లు కూలగొట్టే దమ్ము హైడ్రాకు లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ వీళ్ళందరి ఫామ్ హౌజ్‌ల దగ్గరికి వెళ్ళి కూలగొడదాం. వీరితో పాటు రేవంత్ రెడ్డిది కూడా ఫామ్ హౌస్ ఉంది. సీఎం ఫామ్ హౌజ్ గురించి శాటిలైట్ మ్యాప్‌లను కూడా మీడియాకు పంపిస్తాను చూసుకోండి. నా పేరు మీద ఫామ్ హౌజం ఉన్నట్లు మీడియాలో ఏవేవో కథనాలు రాస్తున్నారు. కానీ స్పష్టంగా చెబుతున్నా.. నా పేరు మీద ఏ ప్రాపర్టీ లేదు. నేను లీజు మీద ఉన్నాను. ఒక వేళ తప్పు జరిగితే.. దగ్గరుండి కూల్చివేయించేందుకు సహకరిస్తాను. ఇక హైడ్రానో.. అమీబానో ఉంది కదా.. దాని తీసుకొని అక్కడ్నుంచి నేరుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మొదలు పెడుదాం. వాళ్ల తమ్ముడు కూడా అక్కడే ఉన్నాడు. అన్నీ ఒక్కటే రోజు కూలగొడుదాం.. ప్రజలకు పారదర్శకంగా ఉందాం. ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది, అభ్యంతరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ముందు మంత్రుల ఫామ్ హౌస్‌ల కూల్చివేతతోనే వీటిని ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. మరోవైపు జన్వాడలో ఫామ్ హౌస్ కూల్చవద్దంటూ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలైంది. బీఆర్ఎస్ నేత ప్రదీప్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నగర శివారుల్లో పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారు. వీటిపై హైడ్రా ఫోకస్ పట్టింది. ఈ ఫామ్ హౌస్‌లు నిబంధనల మేరకు నిర్మించారా? లేక 111 జీవోను ఉల్లంఘించారా? అనే కోణంలో ఓ వైపు హైడ్రా, మరోవైపు ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి.. వివరాలు సేకరిస్తున్నారు. ఓ వేళ నిబంధనలు పట్టించుకోకుండా నిర్మిస్తే... వాటిని కూల్చివేసేందుకు ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్ సారథ్యంలో 'హైడ్రా' తన పని తాను చేసుకొంటూ ముందుకు వెళ్తుందనే ఓ చర్చ సైతం సాగుతుంది.

## హ్యూస్టన్ హనుమత్ విగ్రహం

# అభయం ఇస్తూ..ఆశీర్వదించేలా..

హ్యూస్టన్:

అమెరికాలోని హ్యూస్టన్ నగరం..దివ్య సాకేతంగా మారింది. ఆంజనేయ నామ స్మరణతో మారుమోగింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో..హ్యూస్టన్ నగరంలోని దివ్య అష్టలక్ష్మీ ఆలయంలో భవ్యమైన అభయ హనుమాన్ విగ్రహం ఆవిష్కృతమైంది. స్టాట్యూ ఆఫ్ యూనియన్‌గా వ్యవహరిస్తున్న 90 అడుగుల అభయ హనుమాన్ విగ్రహం.. అమెరికాలో మూడో అతిపెద్ద విగ్రహంగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పుడీ విగ్రహం దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఈశ్వర చైతన్యం రాముడి రూపంలో పరమాత్మగా ఆవిష్కారమైతే.. ఆ దైవీగుణ సంపన్నతను లోకానికి చాటి చెప్పడానికి హనుమంతుడు అవతరించాడని జీయర్ స్వామి ఉపదేశించారు.. వేద హృదయమై రామాయణం భాసిల్లితే.. ఆ వేద ధర్మాన్ని ప్రతిఫలింపజేయడానికి వేదమూర్తిగా వాయుపుత్రుడు వ్యక్తమయ్యాడు. ఇప్పుడు పవనసుతుడు హ్యూస్టన్ నగరంలో 90 అడుగుల మహా విగ్రహమై భాసిల్లుతున్నాడు. అగ్రరాజ్యం నుంచి సనాతన భారత ఆధ్యాత్మిక వైభవాన్ని లోకానికి చాటుతున్నాడు. సీతారాముల కథను సుందరమయం చేసినవాడు హనుమంతుడు. సీతారాములను కలిపిన సేతువు ఆంజనేయుడు! హ్యూస్టన్ వేదికగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ఆవిష్కృతమైన అభయ హనుమాన్ విగ్రహం కూడా.. చైతన్య రూపమై..వేద హృదయమై..వేద ధర్మన్ని అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది. ఇప్పుడా సుందర చైతన్యతత్వం..అభయ హనుమాన్ రూపంలో హ్యూస్టన్ నగరంలో ఆవిష్కృతమైంది. భక్తి తత్పరతకు ప్రతిరూపంగా మారుతి కొలువుదీరాడు. హ్యూస్టన్ అష్టలక్ష్మీ ఆలయ వేదికగా..90 అడుగుల ఎత్తులో.. యావత్ లోకానికి హనుమంతుడు అభయహస్తం ఇస్తున్నట్టుగా ఉంది ఆ దివ్య తేజస్సు! చినజీయర్ స్వామి అమృత హస్తాలతో లోకార్పణ కావించిన 90 అడుగుల స్టాట్యూ ఆఫ్ యూనియన్ కూడా.. యావత్ ప్రపంచాన్ని ఏకం చేసే సనాతన చైతన్యంతో.. పంచభూతాల తేజస్సుతో..భారతీయ వసుధైక కుటుంబ భావనకు ప్రతీకగా భాసిల్లుతోంది. లంక అనే శ్రీనగరిలో శ్రీచక్ర రాజ నిలయగా భాసిల్లే సీతామహాలక్ష్మిని.. తన సాధనా పటిమతో, అనిర్వచనీయ తపో దీక్షతో దర్శించి, తరించాడు. అందుకే హనుమను.. మహాదేవీ అనుగ్రహ భవ్య రూపుడిగా.. కపిల తంత్రం అభివర్ణించింది.



## మౌలిక వసతుల కల్పనను కృషి చేస్తా

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి కి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు యాభై మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం, ప్రహరీ గోడ నిర్మాణం, విద్యుత్ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు కావలసిన మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అశోక్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలి

- భారతీయ కిసాన్ సంఘం డిమాండ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 నినాదం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో రైతులకు చేసినటువంటి రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో వికారాబాద్ అగ్రికల్చర్ కార్యాలయం ముందు బుధవారం నాడు రైతులు ధర్నా నిర్వహించారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తేనే ప్రభుత్వానికి మంచి రోజులు ఉంటాయని రైతులు సహనం కోల్పోతే ప్రభుత్వం కూలిపోక తప్పదు అన్నారు. రెండు జఫ్ఫాలుగా రైతులకు ఎంతో ఆసరాగా ఉండే రైతు బందు డబ్బులు మంజూరు చేయకుండా, మోసం చేస్తూ సర్ది చెప్పుకునే ప్రయత్నం సరికాదని ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యే వరకు పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలకు మేయర్ దంపతులకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, ఆగస్ 21 (నినాదం న్యూస్)**
ఆగస్టు 26న నిర్వహించనున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డిలను ప్రగతి నగర్ 4వ డివిజన్ నాయకులు, శ్రీ కృష్ణ యాదవ సేవా సమితి సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 26న కృష్ణాష్టమి సందర్భంగా వారి ఆద్వర్యంలో నిర్వహించే వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్,సురేంద్ర కుమార్ యాదవ్,కమిటీ సభ్యులు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## నాగారంలో పారిశుద్ధ్య కార్మికుల సమ్మె



**నాగారం ఆగస్టు 21: నినాదం న్యూస్,**
నాగారం మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు బుధవారం సమ్మె చేశారు. ఎక్కువ పని చేస్తే ఓటీ చెల్లించాలని డిమాండ్ చేస్తు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కార్మికులపై అధికారుల ఒత్తిడి ఆపాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనికంటే ఎక్కువ టైం పనిచేస్తే ఓటి డబ్బులు చెల్లించాలని, అధికారులు వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో నినాదాలు చేశారు.

## ఓటరు నమోదును విజయవంతం చేయాలి

- తహసీల్దార్ విజయ్ కుమార్

**కొడంగల్ ఆగస్టు 21: నినాదం న్యూస్**
ఓటరు నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొడంగల్ తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం కొడంగల్‌లోని తహసీల్దార్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆయన మాట్లాడారు. 1 జనవరి 2025నాటికి 18ఏళ్ళు నిండే యువతీయువకులను ఓటరు జాబితాలో చేర్చాలనే ప్రభుత్వం ఆదేశాన్ని ఆయన వివరించారు. ఇంతవరకు ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి, మరణించిన వారిని, ఇతర ప్రాంతాలకు పూర్తిగా వలస వెళ్ళిన వారిని గుర్తించి, వారిని జాబితా నుంచి తొలగించాలని,ఓటరు గుర్తింపు కార్డులో కొత్త ఫోటో ఎడిట్ చేయడం వంటి మార్పులు చేర్పులు కార్యక్రమం కొనసాగుతుందనీ,గ్రామీణ స్థాయిలో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ తిరుగుతూ, వివరాలు సేకరిస్తారనీ ఆయన తెలిపారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఓటరు జాబితా ను పరిశీలించి, మార్పులు చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు లో యువతకు ప్రోత్సహించాలనీ, అధికారులకు సహకరించాలని కోరారు. తమ తమ కాలనీలు,గ్రామాల్లో ఓటు నమోదు విషయంలో ఎవరైనా తప్పినట్లైతే బూత్ స్థాయి అధికారులకు వివరాలు అందించాలని సూచించారు. ఈప్రక్రియ ఈనెల 20 నుంచి 45రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, కౌన్సిలర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యూత్ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, ఎంఐఎం నాయకులు గుల్షన్, బాజపా నాయకులు వెంకటయ్య,బిఆర్ఎస్,సిపిఎం, సిపిఐ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# పీరంపల్లిలో కల్తీ కల్లు కలకలం

- ఒకరు మృతి, ప్రాణప్రయస్థితిలో మరికొందరు..
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- భారతీయ జనతా పార్టీ డిమాండ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 నినాదం న్యూస్**
వికారాబాద్ మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో కల్తీ కల్లు కలకలం రేపింది. భారతీయ జనతా పార్టీ బృందం ఆసుపత్రులను గ్రామాన్ని సందర్శించి ప్రజల ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన వారు కల్తీ కల్లు తాగగా దుర్గయ్య మంగళవారం రాత్రి మృతి చెందారు. మరికొందరు ప్రాణ ప్రయస్థితిలో ఉండగా, వికారాబాద్ పట్టణంలోని పలు ఆసుపత్రులలో దాదాపు 50 మందికి పైగా చికిత్స తీసుకుంటున్నారని, పరిమితులకు మించి కల్లు తయారీలో ఎలాంటి పదార్థాలు వాడారో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వారిపై ప్రభుత్వం విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, మరణించిన వారికి ప్రభుత్వం హార్దిక సహాయం అందించి, వైద్య ఖర్చులు భరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని భారతీయ జనతా పార్టీ బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రాజశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్, రవీందర్ రెడ్డి, యాదగిరి, అశోక్, శేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు రక్షణ కల్పించాలి

### ఎంపి ఈటెలను కలిసిన వైద్యుల బృందం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (నినాదం న్యూస్)**
కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన ఘటన వెనుక ఉన్న అసలు కారణాలు బయటకు రాకుండా చేస్తున్నారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మేడ్చల్ వైద్యుల బృందం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై పార్లమెంట్‌లో చర్చించి వైద్యురాలు కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆస్పత్రులలో రోగుల బాగు కోసం నిరంతరము శ్రమిస్తున్న వైద్యులపై దాడులు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీ ఈటెల రాజేందర్‌కు సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన రక్షణ విభాగమును నియమించేలా చట్టాలు తీసుకోవాలన్నారు. వాటిని అన్ని రాష్ట్రాలు అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావడానికి మీవంతు ప్రయత్నం చేయాలని వైద్య బృందం ఈటల రాజేందర్‌ను కోరారు. కలకత్తా ఘటన అనంతరం మహిళా వైద్యులలో ఒక విధమైన భయం మొదలైంది. దీనిని పోగొట్టాల్సిన భాధ్యత మనందరిమీద ఉన్నదని వైద్యుల బృందం పేర్కొన్నారు. ఆసుపత్రులు, వైద్యులపై దాడి జరిగితే అంతిమంగా నష్టం జరిగేది పేద రోగులకు మాత్రమే అని మీలాంటి నాయకులు ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలని వైద్యుల బృందం ఎంపీని అభ్యర్థించారు. అనంతరం మహిళా వైద్యులు మాట్లాడుతూ మహిళలుగా మేము కూడా 36 గంటల పాటు డ్యూటీ చేస్తున్నాం. అయినా ఆసుపత్రులలో సరైన టాయిలెట్స్ లేవు, విశ్రాంతి తీసుకునే సదుపాయాలు లేవు, రక్షణ అంతకన్నా లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ వైద్య బృందంతో మాట్లాడుతూ కలకత్తా ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందనీ దేశమంతా ఈ ఘటనపై ఆందోళన చెందుతున్నారు.పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులే శరణ్యమని ఘటనలపై సమాజంలో జరుగుతున్న ఆందోళనలకు రాజకీయ నాయకుల అలసత్వమే కారణమని పేర్కొన్నారు.మీ సమస్యలన్నిటిపై నాకు సంపూర్ణ అవగాహన ఉన్నదని ఖచ్చితంగా వాటిని తీర్చడానికి నా వంతు కృషి చేస్తానని ఈటెల రాజేందర్ వైద్య బృందానికి భరోసా ఇచ్చారు.

## అనుమతి లేనిదే డ్రోన్ కెమెరాలు ఎగురవేయకండి : ఎస్ఐ

**కొడంగల్ ఆగస్టు 21 (నినాదం న్యూస్)**
ఫార్మా కంపెనీ ఏర్పాటు కై ప్రభుత్వం భూసేకరణ చేస్తున్న ఉమ్మడి బొంరాస్ పేట్ మండలంలోని లగచర్ల, హకీంపేట్, పులిచర్ల కుంటతాండ, రోటిబండ తాండాలలో అనామకులు డ్రోన్ కెమెరాలు అనుమతి లేనిదే ఎగురవేయరాదని బొంరాస్ పేట్ ఎస్సై రవూఫ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డ్రోన్ ఎగురవేయడంతో పొలాల్లో పనులు చేసుకుంటున్న ప్రజల వ్యక్తిత్వానికి భంగం కలిగే అవకాశం ఉంటుందని డ్రోన్ కెమెరాలు ఎగురవేసే వారు,ఎందుకు డ్రోన్




ఎగురవేస్తున్నారో సంక్షిప్త సమాచారంతో ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు అనుమతి లేకుండా డ్రోన్ లు ఎగురవేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

## ఉచిత వైద్యం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మహేశ్వరం, ఆగస్టు 21 ( నినాదం న్యూస్)**
ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని తలకొండపల్లి జడ్పీటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం పరిధిలోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో హైదరాబాద్ కామినేని ఆసుపత్రి నేతృత్వంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని చేపట్టారు. ఉచిత వైద్య సేవలు సౌజన్యంతో గ్రామాలలో ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల డాక్టర్ అఖిల్, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో వైద్యాధికారులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 461 మంది స్థానిక ప్రజలు కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించి తదితర, వైద్య జలుబు దగ్గు గొంతు నొప్పి వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన రోగాలకు బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, సీజన్ వ్యాధుల గ్రామలలో వ్యాపిస్తున్నాయని, అరికట్టేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చైర్మన్ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ ఆదేశాల మేరకు పిలుపుమేరకు సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే వలస ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్, ఆప్షనల్ సభ్యులు రహిమాన్, అజీజ్, ఎంపీటీసీ అంబాజీ, పిఎసిఎస్ చైర్మన్ కోన రవికుమార్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, నరేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ గౌడ్ పెద్దలు నాయకులు యువకులు వైద్య సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





'యోగా మహా సంగ్రామ్ 2024'లో

## మెరిసిన కుత్బుల్లాపూర్ చిన్నారులు



అభినందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 21 (నినాదం న్యూస్)**
'యోగా మహా సంగ్రావమ్ 2024లో కుత్బుల్లాపూర్ చిన్నారులు సత్తాచాటారు. బుధవారం నాడు కుత్బుల్లాపూంలోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎస్.ఎస్.డి యోగా స్టూడియో గురువు మల్లేష్, యోగా బ్రదర్స్ పూర్ణ, విజయ్‌లు ఎమ్మెల్యే కేపీ వివేకానందను విద్యార్థులతో మర్యాద పూర్వకంగా కలిశారు. గత జులై 27, 28 తేదీలలో యోగాసన ఫెడరేషన్ ఆఫ్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా మహా సంగ్రామ్ 2024 లో పతకాలు సాధించిన విద్యార్థులతో కలిసి ఎమ్మె ల్యేను మర్యాద పూర్వకంగా కలిసి యోగా మహాసంగ్రామ్ పోటీలు అందులో సాధించిన విజయాలపై వివరించారు. ఈ సందర్భంగా యోగా మహాసంగ్రామ్‌లో ఐదు బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు, రెండు సిల్వర్ పతకాలతో సత్తా చాటిన కుత్బుల్లాపూర్‌కు చెందిన యోగ విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. తమ శిక్షణతో పిల్లలను యోగా విద్యలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్న ఎస్.ఎస్.డి. యోగ స్టూడియో కోచ్ విజయ్ కుమార్ "బెస్ట్ కోచ్"గా నిలిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు మానసికంగా దృఢత్వం పొందుతూ ఉన్నత శిఖరాలను అధిరోహిం చడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగా శిక్షణ పొందుతున్న పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే పర్యటన

- వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంపై ఆగ్రహం



**కాప్రా, ఆగస్టు 21, నినాదం న్యూస్**
నాచారం డివిజన్‌లో చిన్న వర్షానికి సైతం పలు ప్రాంతాలలో వర్షపు నీళ్ళు నిలిచి ఉండడంతో ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఇంజనీరింగ్ జలమండలి అధికారులతో కలిసి నాచారంలో పర్యటన చేశారు. ముఖ్యంగా మ్యాన్ హోల్‌లో నెలకొన్న సిల్ట్ తొలగించకపోవడం వల్ల చిన్న వర్షానికి సైతం ఎక్కడికక్కడ నీళ్ల నిలిచిపోతున్నాయని ప్రత్యక్షంగా అధికారుల ముందే మ్యాన్ హోల్ పైకప్పులు తొలగించి పరిశీలించారు. ఈ విధంగా మ్యాన్ హోల్లలో పూర్తిగా సిల్ట్ నిండి ఉంటే వర్షపు నీళ్ళు మురుగునీళ్ల ఎట్లా వెళ్తాయని అధికారులను నిలదీశారు. ఇందిరానగర్‌లో ఉన్న ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి సుమారు ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు డిసిల్టింగ్ చేయదంలేదని డివిజన్ కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఇంజనీరింగ్అధికారులను, ఎస్‌టిపి అధికారులను జలమండలి అధికారులను ట్రంక్‌లైన్ మెయింటెనెన్స్ ఎవరు చూస్తున్నారని అడగగా మేము కాదంటే మేము అంటూ జలమండలి ఇంజనీరింగ్ వాళ్లు అలాగే ఎస్‌టిపి వాళ్లు కూడా తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులని జలమండలి అధికారుల సహాయంతో ట్రంక్ లైన్‌లోని మ్యాన్ హోల్ టు మ్యాన్ హోల్ సిల్ట్ తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశించారు. మరో వారంలో ఈరోజు చేసిన ఫిర్యాదులన్నీ పరిష్కరించాలని నాచారంలో డీసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అలాగే ట్రంక్ లైన్ లోని సిల్ట్ తొలగించాలని వారం తర్వాత మళ్లీ వచ్చి చూస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, జలమండలి జిఎం సంతోష్, డీజీఎం సతీష్, ఇంజనీరింగ్ ఈఈ హరిలాల్, డిఈ రూప, ఇన్చార్జ్ ఏఈ స్రవంతి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఎంటమాలజీ ఏఈ రమేష్, స్థానిక బారాస నాయకులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన వడ్ల నందు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 నినాదం న్యూస్:**
పాల వ్యాపారి పి.రాంబాబు యాదయ్యకు రూ.2.5 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి వడ్ల నందు బుధవారం అందజేశారు. వికారాబాద్ నియోజకవర్గం ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల యాదయ్య కొడుకు అనారోగ్యంతో భాదపడుతున్న పి. రాంబాబుకు వైద్య సేవల నిమిత్తం ఎల్ఓసిపి వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు అందజేశారు.



## అందరికీ రుణ మాఫీ : ఎమ్మెల్యే

**చేవెళ్ల ఆగస్టు 21 (నినాదం న్యూస్)**
అందరికి రుణ మాఫీ వరిస్తుందని, ప్రతి మండలానికి స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం ఆయన చేవెళ్ల లో విలేకర్లతో మాట్లాడుతూ..నియోజకవర్గంలోని అన్నీ మండలాల్లో రుణమాఫీ పైనే ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందనీ, గ్రామస్థాయిలో పని చేసే బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను రైతుల రుణ ఖాతాల్లో తప్పులు సరిదిద్దేలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రుణ మాఫీ చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తి చేయడానికి సహకారం అందించాలని బాధ్యత బ్యాంకర్ల ఉందన్నారు. రైతులు, పేదలు, నిమ్నవర్గాల ప్రజలకు పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు అందేలా చేయడంలో కీలకంగా వ్యవరించాలని అధికారుల, బ్యాంకర్లను కోరారు. కొంత మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని, అందుకు రకరకాల కారణాలు ఉన్నాయని చెప్పారు. వాంటన్నింటినీ త్వరలోనే పరిష్కరించి రైతులకు తోడుగా నిలవాలని బ్యాంకర్లకు సూచించారు. నగదు జమ కానీ రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదని చెప్పుకొచ్చారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు.రుణ మాఫీ చేయలేదని ఆందోళనలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి కొందరు కావాలని పనిగట్టుకొని ధర్నాలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పదేళ్ల పనితనానికి ప్రజల అభినందనలు

### పంచాయతీ కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు

**కొడంగల్ ఆగస్ట్ 21 (నినాదం న్యూస్)**
బొంరాస్ పేట మండలంలోని ఏర్పుమళ్ళ గ్రామపంచాయతీలో గత 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో భాగంగా మండలం లోని కొత్తూరు గ్రామపంచాయతీకి వెళ్ళారు. ఈసందర్భంగా బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పదేళ్లు గ్రామ అభివృద్ధికి, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సహకారాలు అందించారనీ ఆమె సేవలను కొ ని య ా డా ర ు . అనంతరం చిత్రపటాన్ని బహూకరిం చారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈ కిరణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి మహేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట్ రాములు గౌడ్, అంజిల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోట్ల యాదగిరి, మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచి పార్వతమ్మ, మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, పల్లె దవాఖాన వైద్యాధికారి అక్షయ్, ఏఎన్ఎం పుష్పలత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు నీలకంఠం, మాజీ ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, అంగన్వాడీ టీచర్లు గౌసియా బేగం, సుజాత, ఆశ కార్యకర్త నర్సమ్మ, కారోబార్ సుభాన్, ఎంపీడబ్ల్యు వర్కర్లు బాబయ్య, శంకర్, ఆశప్ప అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.





# వైద్య కళాశాల నిర్మాణ పనులకు భూమి పూజ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 నినాదం న్యూస్ :**
వికారాబాద్ జిల్లాలో నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల పనులకు రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం భూమి పూజ చేశారు. వైద్య కళాశాల నిర్మాణ నిమిత్తం 30 ఎకరాలలో నిర్మాణాలు చేపట్టేందుకు 235 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేపట్టారు. మంజూరు అయిన నిధులతో ప్రిన్సిపల్, ఆర్ఎంఓ, సూపరిండెంట్ క్వార్టర్లతో పాటు వసతి గృహాలను నిర్మించనున్నారు. ముందుగా కార్యక్రమ ప్రాంగణంలో శాసన సభాపతికి జిల్లా కలెక్టర్ పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాత్ బేగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ఆర్ అండ్ బిఎస్ఇ వసంత నాయక్, ఇఇ శ్రీధర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ పద్మ, ఆర్డిఓ వాసుచంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

- అనాధాశ్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 నినాదం న్యూస్ :**
మహిమ మినిస్ట్రీస్ అనాధాశ్రమంలో కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలు తన మిత్రుడు నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రీకాంత్ ప్రాణ స్నేహితుడు నర్సింహులు, సోదరుడు చంద్రకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శ్రీకాంత్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ రాజకీయ జీవితంలో శ్రీకాంత్ ఎన్నో ఉన్నతమైన పదవులు ఆశించాలని ఆయన ఎక్కడ ఉన్న అభివృద్ధి పథంలో నడవాలని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ శ్రీకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ప్రజలందరి ఆశీస్సులు వారికి ఎల్లప్పటికీ ఉండాలని కోరుతున్నామని తెలిపారు. అనంతరం అనాద ఆశ్రమంలో ఉంటున్న అనాథలకు , అనాద ఆశ్రమం నిర్వాహకులకు శాలువాలతో సన్మానించి , అందరికి అన్నదానం కార్యక్రమం చేశారు. శ్రీకాంత్ జన్మదిన వేడుకలను హంగులు, ఆర్భాటాలు లేకుండా అనాధ ఆశ్రమంలో అనాదలతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని శ్రీకాంత్ ప్రాణ స్నేహితుడు నర్సింహులు, శ్రీకాంత్ సోదరుడు చెంద్రకాంత్ అన్నారు.

## మరకత శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో పూజలు

**అల్వాల్, ఆగస్టు21 (నినాదం న్యూస్):**



అల్వాల్ పట్టణంలోని కానాజిగూడ డైరీ ఫామ్ రోడ్డులో వెలసిన ప్రసిద్ధ మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారికి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగు తుంది. ఈ మేరకు గురువారం తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరి సత్యనారాయణ శాస్త్రి. సంకటహర చతుర్థి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు 32 ఔషధీకృత ద్రవ్యాలతో పూజలు హోమాలు నిర్వహించారు. హోమములలో పాల్గొన్న వారికి సకల సౌకర్యాలు సిద్ధిస్తుంది ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కంటోన్మెంట్ ప్రజల నీటి కష్టాలకు తెర

**అల్వాల్, ఆగస్టు 21( నినాదం న్యూస్)**
కంటోన్మెంట్ ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయి. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా అదనపు నీటి విడుదలకు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఈ మేరకు స్థానిక శాసన సభ్యులు శ్రీగణేశ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించడంతో తక్షణమే, జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి తగిన ఆదేశాలు జారీ చేశారు. కంటోన్మెంట్ పరిధిలో ప్రస్తుతం రోజుకు 6.0 మిలియన్ గ్యాలన్స్ పర్ డే (ఎంజీడీ) నీటిని మాత్రమే విడుదల చేస్తుండగా, ఇకపై ప్రతీ రోజూ 7.0 మిలియన్ గ్యాలన్ల నీటిని విడుదల చేయనున్నారు. దీంతో కంటోన్మెంట్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీల్లో జీహెచ్ఎంసీలో మాదిరిగానే రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేసే అవకాశం ఉందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. గతంలో కంటోన్మెంట్‌కు అదనపు నీటి విడుదల కోసం అదనపు కనెక్షన్ చార్జీలు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కండిషన్ పెట్టింది. ప్రస్తుతం కంటోన్మెంట్‌పై ఎలాంటి అదనపు కనెక్షన్ చార్జీల భారం లేకుండానే అదనపు నీటిని విడుదల చేయనున్నారు. అదనపు నీటి విడుదలతో పాటు, కంటోన్మెంట్‌కు సంబంధించిన మంచినీటి బిల్లుల బకాయిల సమస్యలకు కూడా త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనున్నది అన్నారు. ఈ మేరకు అడిగిన వెంటనే కంటోన్మెంట్ ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడం పట్ల ఎమ్మెల్యే శ్రీగణేశ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో పాటు సీఎంను కలిసిన వారిలో కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు బద్రీనాథ్ యాదవ్, సంకి రవీందర్, నర్సింగ్‌రావు, శ్యాంసన్ రాజు, అనిల్ కుమార్, పెద్దాల నర్సింహ, నగేశ్ తదితరులున్నారు.



# మావోయిస్టులో తొలి మరణ దండన

- విప్లవ ద్రోహి రాధను హతమార్చాం
- ఏఓబి బోర్డర్ కార్యదర్శి గణేష్



**మణుగూరు ఆగస్టు 21(నినాదం న్యూస్) :**
మావోయిస్టు పార్టీ అవతరించి దగ్గర నుంచి మరణశిక్ష అమలు చేయడం అనేది పార్టీలో మొట్టమొదటిసారిగా కొనసాగింది. విప్లవ ద్రోహిగా మారినందుకు నీల్సో రాధను మరణశిక్ష వేసి చంపడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ స్పష్టం చేశారు. బుధవారం పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన వెల్లడించారు. వివరాల ప్రకారం.. విప్లవ ఉద్యమాన్ని నిర్మూలించడానికి శత్రువు అనుసరిస్తున్న కోవర్టు ఎత్తుగడల్ని తిప్పి కొడతామని, పోలీస్ కోర్ట్ కుట్రలో భాగమైన విప్లవ ద్రోహి నీల్సో రాధను మరణ శిక్ష వేసి చంపేసామని ఆయన పేర్కొన్నారు. హైదరాబాదులో బాలాజీ నగర్ అంబేద్కర్ నగర్ న్యూ ఇందిరా నగర్‌కు చెందిన బంటి భాను తమ్ముడితో ఆమె ఇంటర్ వరకు చదువుకొని ఎల్.ఎల్.బి పూర్తి చేసి 2018 సంవత్సరంలో విప్లవ పార్టీలో విధానాలు నచ్చి స్వచ్ఛందంగా వచ్చి చేరిందన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా ఏఓబిలోనే కార్యకలాపాలు కొనసాగింది. ఆమెకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి జోనల్ మిలటరీ ఇన్స్ట్రక్టర్ నాయకత్వం బాధ్యతలను కమాండో బాధ్యతలను ఆమెకు అప్పగించడం జరిగిందని గణేష్ పేర్కొన్నారు. ఆమెకు కొన్ని బలహీనతలు కలిగి ఉంది పెళ్లి స్త్రీ సంబంధాలు విషయాలలో పార్టీ పద్ధతులను విస్మరించి క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించేదని ఆయన పేర్కొన్నారు. పార్టీలో రాను రాను ఆమెకు వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో పార్టీ నియమా వలిని ధిక్కరిస్తూ నిజాయితీగా ఉండకపోవడం అప్పుడప్పుడు పార్టీ విషయాలలో పట్టించుకోకపోవడం లాంటివి చేస్తూ ఉండేదని ఆయన పేర్కొన్నారు. పోలీసులకు సహకరిస్తూ పార్టీ నిర్మూలనకు పథకాన్ని రూపొందించుకొని పార్టీలో కొందరితో టీం గా ఏర్పడి రహస్యంగా పోలీసులకు సహకరిస్తూ ఉండేదని ఆయన పేర్కొన్నారు. పార్టీలో ఉండే కొంతమంది విప్లవ ద్రోహులను విచారించగా ఈ కుట్రంతా బయటపడినట్లు ఆయన తెలిపారు. ఇటువంటి చర్యలపై పార్టీలో ఐ కమాండ్ పెద్దలతో చర్చించి విప్లవ ద్రోయిగా మారిన రాధాకు మరణశిక్ష విధించామని ఆయన తెలిపారు.

రాధా పార్టీలో గత మూడు నెలలనుంచి కమాండ్ బాధ్యతలను తొలగించి ఆమెను హెచ్చరించడం జరిగిందని తెలిపారు. పార్టీలో ఉంటూ తనకు తాను చేసిన తప్పులను సరిదిద్దుకోలేక విప్లవ జీవితం రాజకీయ పతనానికి దారి తీసినట్లు పేర్కొన్నారు. రాధా మావోయిస్టు పార్టీలో చేరిన మొదటి రోజుల్లో ఆమెను పార్టీ నుండి బయటికి తీసుకుని రావడానికి తన స్నేహితులపై పోలీసులు తీవ్రమైన ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో రాధా తమ్ముడు ద్వారా ఉద్యోగం ఇస్తాం కావలసిన డబ్బులు ఇస్తామని పోలీసులు ఆశ చూపటం పార్టీ గమనించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పోలీసులు చూపిన ఆశలకు క్రమక్రమంగా జనజీవన ప్రవంతిలో కలిసేందుకు మనసు మార్చుకుని పోలీసులకు లొంగిపోయే ప్రయత్నం చేస్తూ అప్పటినుండి ఆమె ఇంటిలిజెన్స్ పోలీసులకు చత్తీస్గడ్ పోలీసులకు కోర్టుగా మారిందని ఆయన తెలిపారు. ఆమెతో పని చేస్తున్న కొంతమంది యువతని పోలీసులు చూపిన ఉద్యోగాలను ఆశ చూపి పోలీసులకు ఇన్ ఫార్మర్‌గా మారిందని ఆయన అన్నారు.

పార్టీలోనే రాజు సురేషులతో ఓ టీంగా ఏర్పడి పార్టీ సానుభూతిపరులను విప్ల అభిమానుల, ప్రజా సంఘాల కార్యకర్తల కదలికలపై నిఘా పెట్టి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ పోలీసులకు సమాచారం ఇస్తూ దాడులు చేపిచ్చేదని ఆయన ఆరోపించారు. ఇన్ ఫార్మర్‌గా వ్యవహరించినందుకు వీళ్ళకి పోలీసులు పెద్ద మొత్తంలో డబ్బుని ఇచ్చి ప్రోత్సహిస్తూ వస్తూ ఉన్నారని పేర్కొన్నారు. రాధా స్నేహితురాలు సుచిత ద్వారా ఫోన్ చేయించి ఆమెను ఉద్యమంలో బలహీనపరిచి బయటకు తీసుకొని రావాలని కోరికతో ఆమె అంగీకరించినట్లు పార్టీ గుర్తించినట్లు అని తెలిపారు. పోలీసులు రాధా కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించినట్లు స్నేహితుల ద్వారా ఫోన్ చేయించుకుందని ఆయన తెలిపారు.

అలాగే కుటుంబ సభ్యుల పోషణ తల్లిదండ్రుల వృద్ధాప్యం ఆర్థిక ఇబ్బందులు తల్లి అనారోగ్యం నిరుద్యోగ సమస్యలు ముందు పెట్టి ఉద్యమం నుండి బయటకు రావడానికి ప్రయత్నించినట్లు ఆయన తెలిపారు. పార్టీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలంగాణ చత్తీస్గడ్ ఇంటెలిజెన్స్ అధికారులతో సంబంధాలు పెట్టుకుని వారి కోరిన విధంగా కీలక సమాచారాన్ని వాళ్లకు చేరవేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందుకే రాధ నీ పార్టీ నిర్ణయం మేరకే ప్రజల సమక్షంలోనే మరణశిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.

## శ్రీ చైతన్య విద్యా సంస్థలను సీజ్ చేయాలి

- 26న ధర్నా
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యా సంస్థలు
- సిబిఐ, ఈడి విచారణ జరిపించాలి
- పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్



**చేవెళ్ల ఆగస్టు 21 (నినాదం న్యూస్):**
నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను సీజ్ చేయాలని పిడిఎస్‌యు నేతలు డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పిడిఎస్‌యు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్రవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ముందు నిర్వహించే ధర్నాని విజయవంతం చేయాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల అవినీతిపై సిబిఐ ఈడితో విచారణ జరిపించాలని మౌలిక వసతులు కల్పించకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతూ ఫీజు లను విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న శ్రీ చైతన్యపై చర్యలు తీసు కోవాలని అన్నారు. అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలలను వెంటనే రద్దు చేయాలన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను నిలిపివేస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రాజేష్ సమక్షంలో ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు)లో ప్రభాస్, నవీన్, మురళి, విజయ్, రఘురాం, బబ్లు, మహేందర్, నిఖిల్, కొంతమంది విద్యార్థులు చేరారు. పిడిఎస్ యు డివిజన్ నాయకులు బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్, సురేష్, రమేష్, తదితరులు ఉన్నారు.

## ఏసీబీవలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి



**ఆళ్లపల్లి ఆగస్టు 21 నినాదం న్యూస్**
ఏసీబీవలలో ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పట్టుబడ్డారు. కాంట్రాక్టర్ వివిధ పనుల నిమిత్తం వారి వద్ద పర్సంటేజ్‌గా నగదు రూ.15 వేలు లంచం అధికారులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు బుధవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీఓ బత్తిన శ్రీనివాసరావు, మర్కోడు గ్రామపంచాయతీ కార్యదర్శి తాటి నాగరాజు మండల పరిషత్ కార్యాలయంలో రూ.15000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్నామని ఏసీబీ డిఎస్పి అధికారి రమేష్ మీడియా మిత్రులతో తెలిపారు. బుధవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో మర్కోడు మాజీ ఉపసర్పంచ్ కుర్రకమల కాంట్రాక్టర్ వివిధ పనుల నిమిత్తం పర్సంటేజ్ డబ్బులు ఇస్తుండగా సరైన సమాచారంతో అక్కడికి చేరుకొని మీడియేటర్ తో దాడులు జరిపి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐలు రాజశేఖర్, మల్లేష్, రాజు, ఆళ్లపల్లి స్థానిక ఎస్సై రతీస్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా ట్రెజరర్ అరుణ్ ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆలంపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ వికారాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 650 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్ లా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్‌లు మాట్లాడుతూ బర్త్ డే సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా జామెంట్రీ బాక్స్ ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. విద్యార్థులకు గుర్తుండేలా ఉపయోగపడే కార్యక్రమాలు చేసినందుకు పబ్లిక్ వాయిస్ ఫోరంను అభినందించారు.

జన్మదినం జరుపుకుంటున్న అరుణ్ ప్రసాద్ ఇలాంటి ఆలోచనలు రావడం గొప్ప విషయమని ఆయన అన్ని విధాలుగా మంచి జరగాలని కోరారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పడిగళ్ళ అశోక్, కార్యదర్శి పి యాదగిరి సలహాదారులు రాజు, సభ్యులు హరేందర్, తేజ, మోహన్, భాను లక్ష్మీ నరసింహ, కార్తీక్, సుధాకర్, అరుణ్ స్నేహితులు మణికంఠ, రాహుల్, అమర్ పాల్గొన్నారు.

## ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీశైలం,మహిపాల్



**చేవెళ్ల ఆగస్టు 21 (నినాదం న్యూస్):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చేవెళ్ల చైతన్య కళాశాలలో జరిగిన వర్గ సమావేశాలలో చేవెళ్ల నగర అధ్యక్షులుగా శ్రీశైలం, నగర కార్యదర్శిగా మహిపాల్ ఎన్నికైనట్లు శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ ఎన్నికైనట్లు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు నిరంతరం విద్యారంగా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని విద్యార్థులకు ఆపద వస్తే ఊరుకునేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్ పాల్గొన్నారు. అనంతరం 2024 -2025 సంవత్సర నూతన చేవెళ్ల నగర అధ్యక్షుల ుగా శ్రీశైలం, నగర కార్యదర్శిగా మహిపాల్ నగర ఉపాధ్యక్షులు కిషోర్, ప్రదీప్, నందిని, మహేష్, నితీష్ రెడ్డి, నగర సంయుక్త కార్యదర్శిలుగా విజయ్, అనిల్, నవ్యలక్ష్మి, ప్రశాంత్ ఎస్ఎఫ్ డి కన్వీనర్‌గా రాఘవేం దర్, హాస్టల్స్ కన్వీనర్‌గా ప్రేమ్ కుమార్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా ప్రణయ్ చారి, అనిల్, ఆర్ కే ఏం కన్వీనర్‌గా శాలిని, ప్రవళిక, ఖేల్ కన్వీనర్‌గా శ్రీకాంత్ రెడ్డి, శివ శంకర్, మీడియా కన్వీనర్‌గా హరికృష్ణ, తరుణ్, గర్ల్స్ కన్వీనర్ గా అశ్విని, నగర కార్యవర్గ సభ్యులుగా విజయ్ గణేష్ సురేష్ యాదవ్ శివ తదితరులు ఎన్నికయ్యారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



**చేవెళ్ల ఆగస్టు 21(నినాదం న్యూస్):**
విద్యార్థులు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలో ఉన్న చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల డ్రగ్స్ వాడకంపై జరిగే నష్టల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ పాల్గొన్ని వారు మాట్లాడుతూ యువత మానసిక బలహీనత వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడతారని, ఆ తరువాత ఒక వ్యసనంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రదీప్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యుత్తు టవర్లతో భూమి కోల్పోతున్న

## రైతులకు సంపూర్ణ నష్టపరిహారం ఇవ్వాలి

- లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం - రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి





**చేవెళ్ల ఆగస్టు 21 (నినాదం న్యూస్):**
766 విద్యుత్ టవర్ల వల్ల భూమి కోల్పోతున్న రైతులకు ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందించాలని తెలంగాణ పంచాయతీ చాంబర్ అధ్యక్షులు పొల్యూషన్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని రేగడి ఘనపూర్ దేవరంపల్లి ఖానాపూర్ అంతారం తదితర గ్రామాల మీద వెళు న్న విద్యుత్ పనులను, స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ టవర్ల వలన భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుతమున్న మార్కెట్ విలువ ప్రకారం సంపూర్ణ నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.. 766 కిలోవాట్ల విద్యుత్ లైన్ల టవర్ల వలన 2 ఎకరాల భూమి (9680 గజాలు) లోనుంచి,దాదాపు 6400 గజాలు భూమి శాశ్వతంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పుణంలో నుంచి ఒక్కసారి విద్యుత్ పేర్లు వెళ్లాలంటే ఈ భూమిలో రైతులు ఇండ్లు కట్టుకొనటం, గోదాములు కనీసం తోటలు పెంచుకొనటం శాశ్వతంగా నిషేధించబడతాయని,కరెంటు చట్టం 2003 ప్రకారం కరెంటు కంపెనీలు రైతులకు సంపూర్ణ నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేనియెడల రైతులందరితో సంఘటితమై పెద్ద ఎత్తున భూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రాంరెడ్డి, నరహరి రెడ్డి, నర్సిములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదులపల్లి రాములు, నర్సి ములు, కృష్ణ, వెంకటేష్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికల హాస్టల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

- విద్యార్థులకు వేడి వేడి ఆహారం అందించాలి
- పిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక






**కాటారం, ఆగస్టు 21 నినాదం న్యూస్ ):** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల షెడ్యూల్డ్ కులాల సంక్షేమ హాస్టల్లలో బాలికలకు డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాలను నిర్వహించారు. కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా హస్టల్, ఎస్సీ బాలికల హస్టల్లో ఉ చిత వైద్య ఆరోగ్య శిభిరాలను నిర్వహించారు. జ్వర పరీక్షలు, రక్త హీనత పరీక్షలు, వివిధ ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్ గురించి, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వసతి గృహాల్లో పరిశుభ్రత గురించి వంటశాలలు, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు, ఈగలు వాలిన పదార్థాలను విద్యార్థినీలకు పెట్టరాదని, ఎప్పుడైనా సరే వేడి వేడి పదార్థాలను వండి పెట్టాలని పరిశుభ్రమైన నీటిని ఇవ్వాలని హస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్లకు తెలియజేశారు. హస్టల్లలో కూడా డ్రైడే పాటించాలని తెలిపారు. ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఎనఎలౌచ్చి గీత, హెల్త్ అసిస్టెంట్ తేజావత్ సమ్మయ్య, ఏఎన్‌ఎంలు కే.రజిత, జ.సునీత, స్వరూప రాణి, ఆశా వర్కర్లు, కస్తూరిబా ప్రిన్సిపాల్ చల్ల సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వేలం పాట

**కాటారం, ఆగస్టు 21, నినాదం న్యూస్):** నేడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ కాటారం పరిధిలో వేర్వేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఉన్నది ఉన్నట్లుగా వేలం పాట నిర్వ హించడం జరుగుతుందని కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కిష్టయ్య బుధవారం ప్రకటనలో పేర్కోన్నారు. వాహనాల వేలంలో పాల్గొనే వారు ధరావత్తుగా 50% సోమ్మును ముందస్తుగా చెల్లించి, మిగిలిన సోమ్మును వాహనం పొందిన తర్వాత అదే రోజు చెల్లించాలిన తెలి పారు. తుక్కు వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకొన వలసి ఉంటుందన్నారు. వేలంలో వాహనం తీసుకున్న వారు జివెస్టీని కూడా చెల్లించవలసి ఉంటుందన్నారు. ఇట్టి వాహనాల వేలం నేడు అనగా గురువారం ఉదయం 11గంటలకు జిల్లా ఎక్సైజ్ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21( నినాదం న్యూస్)** సూర్యాపేట పట్టణంలోని 45వ వార్డుకు చెందిన పిల్లలమర్రి రేణుక, శ్రీనివాస్ కుమారుడు అవినాష్ హైదరాబాద్ నాగోల్ లోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ బుధవారం పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు అభినందనలు తెలిపారు.

## శాంతిరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**కోదాడ, ఆగస్టు 21(నినాదం న్యూస్):** ప్రభుత్వ విద్యార్థుల క్రీడాభివృద్ధికి కాంత్ రెడ్డి ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ నియోజకవర్గ స్కూల్ గేమ్స్ కన్వీనర్ వ్యాయామ ఉపాధ్యాయులు కొండలు అన్నారు బుధవారం వ్యాయామ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు క్రీడాభివృద్ధికి కోదాడ నియోజకవర్గ స్థాయిలోని బాలబాలికల జట్లకు వాలీబాల్ నెట్ లను అందించిన సంగతిని వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్టులను అందించారు ఈ సందర్భంగా గుర్తు చేశారు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పోచమ్మ దేవాలయ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తాను



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ 40 వ డివిజన్ కరిమబాదు లోని నానామియ తోట లోని పోచమ్మ దేవాలయ అభివృద్ధి కి తాను శాయ శక్తుల కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. బుధవారం నాన మియ తోట లోని ప్రజలు పోచమ్మ తల్లికి బోనాలతో ఊరేగింపుతో బయలుదేరి తల్లికి నైవేద్యం సమర్పించి, దేవాలయంలో కార్పొరేటర్ మరుపల్ల రవి పూజలు చేశారు. దేవాలయం ముందు రోడ్డు, విద్యుత్ టవర్, ఏర్పాటు చేస్తానని కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపినారు. ఈ కార్యక్రమంలో వాసూరి శ్రీనివాస్, శ్రీపతి కుమార్, బెజ్జంకి కిషన్, కల్లేపెల్లి యాదగిరి, న్యాలపోగుల విజయ, పూజారి, కనుకుంట్ల భరత్, దయ్యాల సుధాకర్, రడం శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## దోషులకు శిక్ష పడేంత వరకు నిరసనలు కొనసాగిస్తాం

- శ్రీవాణి ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ నాగవాణి.




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్):** కలకత్తాలో డాక్టర్ మోమిత పై అత్యాచారానికి పాల్పడిన దోషులకు శిక్ష పడేంత వరకు తొర్రూరులో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీవాణి ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ నాగవాణి అన్నారు. బుధవారం కలకత్తాలో డాక్టర్ మోమిత పై జరి గిన అత్యాచారానికి నిరసనగా తొర్రూ రు పట్టణంలోని అమరవీరుల స్థూ పం వద్ద నిందితులకు చట్టపరం గా కఠిన శిక్షలు విధించాలని, మహి ళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా మహిళలపై హింసను ప్రేరేపించే అంశాలను అరికట్టాలని శ్రీవాణి ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ మరియు తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి వారి ఆధ్వర్యంలో మౌన దీక్ష కార్యక్రమం డాక్టర్ నాగవాణి ఆధ్వర్యంలో ఏర్పా టు చేశారు. కార్యక్రమానికి లయన్స్ సేవా తరుణి అధ్యక్షురాలు ఎం.వాణి, న్యాయవాది విజయ, మహిళా ఉపా ధ్యాయునులు రాజసుకన్య, రేణుక, సబిహాభాను, హేమావతి, వందన, జ్యోతి, భాగ్య, సేవా తరణి సభ్యులు రాధిక, ఉమ, నాగలక్ష్మి, ఉపాధ్యా యులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, చైత న్య కళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శు లు ఉమ, పినాకపాణి, వెంకటరెడ్డి, వెంకన్న, తదితరులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమ నిర్వాహ కురాలు డాక్టర్ నాగవాణి మాట్లా డుతూ.. చట్టపరంగా దోషులకు శిక్ష పడేంత వరకు కూడా ఈ యొక్క సామూహిక నిరసన దీక్షలు ప్రతిరో జూ కొనసాగి స్తామని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావాన్ని తెలుపాలని పిలుపునిచ్చారు.

## బానోతు కృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అందజేత



**డోర్నకల్ /మరిపెడ ఆగస్టు 21(నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు మహుబూబాద్ జిల్లా మరిపెడ చౌక్ల తండా వాసి బానోతు కృష్ణకు ఉస్మానియా యూనివ ర్సిటీ డాక్టరేట్ ను అందజేసింది."ఎ ఫోనోలాజికల్ స్టడీ అఫ్ లంబాడి అండ్ ఇంగ్లీష్ ఎ డిస్క్రిప్టివ్ స్టడీ" అనే అంశం పై బానోతు కృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ డాక్టరేట్ ప్రెస్ నోట్లో ప్రకటించింది. మరిపెడ చౌక్లతండాకు చెందిన బానోతు కృష్ణకు పీహెచ్డీలో డాక్టరట్ సాధించడం చాలా గొప్ప విషయం చౌక్లతండా వాసులకు మరియు బంజార జాతికి ఇన్స్పిరేషన్ చాలా గర్వకారణం అని పలువురు పెద్దలు యువకులు వివిధ పార్టీల నాయ కులు ప్రొఫెసర్స్ మరియు మరి ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ స్కాలర్స్ విద్యార్థి నాయకులు ప్రెస్ మరియు సోషల్ మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలియజేసారు. వారందరికీ డా. బానోతు కృష్ణ హృదయ పూర్వక ధన్య వాదములు తెలియజేసారు. నాకు ఎంతో కష్ట పడి చదివిం చిన నా తల్లి తండ్రులకు కుటుంబ సభ్యులకు ఎల్లపుడు ఋణపడి ఉంటాను నా ఉన్నత చదువులో నాకు ఎంతో ప్రోత్సహం ఇచ్చి నాకు ఈ డాక్టరేట్ గౌరవం కల్పించ డంలో ప్రధాన పాత్ర పోసించిన నా గైడ్ ప్రో. కె. రమేష్ కుమార్ కు ప్రో. కె. బాలు నాయక్ కు మా లింగుస్టిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రో.సిఎస్ స్వాతికి బిఓఎస్ ప్రో.సుశీల కుమార్ కు ఉస్మానియా యూనివర్సి టీకి, నేషనల్ ఫెలో షిప్ ఇచ్చిన భారత కేంద్ర ప్రభుత్వానికి కృష్ణ కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులుగా ఉన్న బానోతు కృష్ణ (బుల్లెట్ కృష్ణ) తెలం గాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ విద్యార్థి నేతగా పోలీస్ బుల్లెట్లకు తీవ్రంగా గాయపడి రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించారు విద్యార్థి నాయకుడిగా రాజకీయ నాయకుడిగా ప్రజల కోసం పోరాడుతున్న బుల్లెట్ కృష్ణ పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు .

## విద్యార్థులకు యాంటి డ్రగ్స్‌పై అవగాహన



- మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు
- ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలవాలి
- కాటారం ఎస్సై మ్యాక అభినవ్

**కాటారం, ఆగస్టు 21 (నినాదం న్యూస్):** విద్యార్థులు మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర కళశాలలో ఎస్సై అభినవ్ యాంటి డ్రగ్స్ పై అవగాహన సద్సును నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు బానిసై తమ జీవాతాలను ఆగం చేసుకోవద్దని, ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్లో ఉన్నత స్థానంలో నిలిచి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు మత్తు పదార్థాల నిర్మూలనపై వ్యాస రచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్సై అభినవ్ బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. కార్యక్రమంలో గిరిజన గురుకుల కళశాల సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్):** భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిడబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని చింతగట్టు, భీమారం ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక, ఇరిగేషన్ విభాగాల అధికారులు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకర ణను సంబంధించి నమోదు చేస్తున్న భూమి, ప్లాట్ ల వివరాలను కమిష నర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాప్ లో యాప్ లో క్రమబద్ధీకరణ చేయు భూముల, ప్లాట్ ల వివరాలు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎల్ఆర్ఎస్ వివరాల నమోదు సమయంలో ప్రభు త్వ భూములకు నష్టం కలగకుండా, నీటి వనరులు కాలువలు చెరువుల ఆక్రమణలకు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల స్క్రూటీని కట్టుదిట్టంగా నిర్వహించి సకాలంలో క్రమబద్ధీకరణ పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు సంబంధిత ధ్రువపత్రాలు లేనిచో సంబంధిత దరఖాస్తుదారుని నుండి సేకరించాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీంద్ర రెడ్డికర్, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, రజిత ఈర్షద్, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య యాదవ్ అర్థరహితమైన ఆరోపణలను మానుకోవాలి....

- నీ హయాంలో జరిగిన అవినీతి గుర్తులేదా...?
- మట్టి కోసం 200 రూపాయల టోకెన్ పెట్టి ప్రజలను పీడించావు
- ప్రజల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తులు పద్మావతి రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి
- అవినీతి రహిత పాలన అందించడమే వారి లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి



**కోదాడ,ఆగస్టు 21(నినాదం న్యూస్):** కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై చేసిన అర్ధరహితమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం పట్టణ%శీ% నిర్వహించిన విలేకరులసమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన అండగా నిలబడుతుంటే, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. కోదాడలో సైతం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజకవర్గన్ని వందల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తుంటే, కావాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పసలేని ఆరోణలు చేస్తున్నారని అన్నారు. కోదాడలో ఎమ్మార్పీ కంటే 15 రూపాయలు ఎక్కువగా లిక్కర్ అమ్ముతున్నారని కాంగ్రెస్ నాయకుల పై అసత్య ఆరోపణలు చేయడం కాదని ఎక్కడ అమ్ముతున్నారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. నీ హయాంలో 200 రూపాయల టోకెన్ ఇచ్చి మట్టి తోలుకొన్న రోజులను ప్రజలు ఇంకా మరిచి పోలేదని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తా అని దళిత మహిళ దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేయడం, రెవెన్యూ పోలీస్ వివిధ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని దందాలు చేసింది నిజం కాద అన్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రతి పనిలో అవినీతి రాజ్యమైలిందన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని 58 వేల భారీ మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో తన పేరు మసకబారి పోతుందేమోనని ఉద్దేశంతో ఆరోపణలు చేసి హడావుడి చేయాలనుకోవడం తప్ప ఇందులో ఎటువంటి వాస్తవాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి మాట నిలుకుందాని అన్నారు.. గతంలో కూడా ఒకేసారి రుణమాణీ చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుంతుందన్నారు. తాజాగా తీసుకున్న నిర్ణయంతో రైతులు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్‌కు పునాది



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 ( నినాదం న్యూస్):** క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని ప్రభుత్వ పరిపాలన శాస్త్ర విశ్రాంతి అధ్యాపకుడు కె. వెంకట రామిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్రం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... మారుతున్న ప్రపంచీకరణలో ప్రభుత్వ పాలన శాస్త్ర విద్యార్థులు దానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగు పరుచుకొని పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలిపారు. కష్టపడితే విద్యార్థులు తమ లక్ష్యాలను సులభంగా సాధించవచ్చు అని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.వెంకటేశులు మాట్లాడుతూ.... విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకొని సామాజిక అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లింగయ్య,మాధవి, మధుసూదన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలు

- ప్రత్యేకమైన పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్):** హైదరాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కేంద్ర కార్యాలయం లోని బంగారు మైసమ్మ దేవాలయంలో బుధవారం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలను మంత్రి సురేఖ ఆసక్తిగా తిలకించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలువురు అధికారులు మంత్రి తో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ డాక్టర్స్ కాలనీలో పోచమ్మ బోనాలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ నగరంలోని డాక్టర్స్ కాలనీ - 2, అనుబంధ కాలనీలలో పోచమ్మ బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాలను పండగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆటపాటలు, డప్పు చప్పుల తో, పోట్టేళ్ళ పలారం బండిలో కాలనీలలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు కొంతం సంగీత్, ఉపాధ్యక్షులు కాశెట్టి వేణు, బూర రమేష్, తుమ్మ సతీష్, గుర్రం చంద్రశేఖర్, వేల్పుగొండ రవీందర్, బండి శ్రీనివాస్, మాచిరాజు నరసింహ, చిలుక శ్రీధర్, బైరి నర్సయ్య, శివాజీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, భక్తులు, పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

- ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్
- ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**కోదాడ,ఆగస్టు 21(నినాదం న్యూస్):** కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై, హత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, పేర్కొన్నారు. ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంల బుధవారం సాయంత్రం బస్టాండ్ ఆవరణలోని గాంధీ విగ్రహం నుండి కూరగాయల మార్కెట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్ గౌడ్ మాట్లాడుతూ....కోల్కత్తా లో మహిళా డాక్టర్ పై అఘాయిత్యానికి పాల్పడి బాధ్యులను కఠినంగా శిక్షించా వెంటనే శిక్షించాలని అన్నారు . మహిళా డాక్టర్ చిత్రపటానికి నివాళులర్పించారు. డాక్టర్లు దేవుళ్ళతో సమానమని, అన్న పదాన్ని మరచి పోయి ఒక వైద్యురాలు పై సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేసి అతి క్రూరంగా అత్యాచారం చేయడం చాలా విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరికిషన్ రావు ,శ్రీనివాసరావు , రాంబాబు, ఎం.లక్ష్మణ్, పూర్ణచంద్రరావు, శ్రీకాంత్, నజీర్, టి .నాగరాజు, వెంకట్ నారాయణ, సురేష్, టి.లక్ష్మణ్, సైదులు, రామారావు,గోపాల్, లింగయ్య,నరేష్, గోపి, నాగరాజు, శ్రీహరి,రామకృష్ణ, సత్యనారాయణ, సునీలు, కిట్టు, మజ్జుకర్ మజహార్,

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

## కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్)** అమ్మ ఆదర్శ పాటశాల ద్వారా మంజూరు చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధ వారం ఉదయం పానగల్, వీపనగండ్ల, చిన్నంబావీ మండలాల్లో పర్యటించారు. పానగల్ కస్తూర్బా గాంధీ విద్యాలయం, వీపనగండ్ల కస్తూరిబా బాలికల విద్యాల యంతో పాటు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరు అయిన పనులను పరిశీలించారు. పనులు త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పానగల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రహరీ ఫెన్సింగ్, తాగు నీటి బోర్ వెల్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఫెన్సింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పి.యం. నిధుల కింద నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.

**ఫీవర్ సర్వే పెంచాలి**

మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను ఆదిలోనే అరికట్టేందుకు ఆసుపత్రికి జ్వరం లక్షణాలతో వచ్చిన ప్రతి వ్యక్తికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయించాలని ఆదేశించారు. పానగల్ ప్రాథమిక ఆరోగ్యం ద్రాణి సందర్శించారు. ల్యాబ్‌తోపాటు మందుల స్టాక్ రిజిస్టర్‌లు, ఈ.డి.డి రిజిస్టరు పరిశీలించారు. రిజిస్టర్లు సరిగా పెట్టడం లేదని వాపోయారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై రూపొందించిన చేతి కరపత్రం ప్రతి ఇంటికి ఇచ్చి అవగాహన కల్పించాలని ఎంపీడీఓను ఆదేశించారు. వీపనగండ్ల మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూసిన జిల్లా కలెక్టర్ వీపనగండ్ల మండల సందర్శనలో ఉండగా కొంతమంది గ్రామ స్తులు పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత ఉండటం లేదని కలక్టర్ కు ఫిర్యాదు చేయగా పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యా యులతో కలిసి భోజనం రుచి చూశారు. అన్నం పప్పు వడ్డించగా భోజనం రుచిక రంగా బాగానే ఉందని అన్నారు. అప్పుడప్పు డు పిల్లలతో కలిసి భోజనం చేయాలని, సరుకు వచ్చినప్పుడు వాటి నాణ్యత, కాల పరిమితి పరిశీలించాలని ప్రధానోపాధ్యా యులను సూచించారు. బాలికలు, బాలుర పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉండటంతో విద్యార్థులను ఒకేదగ్గర కలిపి సబ్జెక్టు టీచర్లు బోధించాలని ఆదేశించారు. వీపనగండ్ల ఎస్సీ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కలక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అనంతరం చిన్నంబావి మండలం పెద్ద మారూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మన ఊరు మన బడి కింద మంజూరు అయి మధ్యలో ఆగిపోయిన పనులను పరిశీలించారు. పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయించి విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకురావాలని ఎంపిడిఒ వెంకట రమణను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు లెక్కలు ఇచ్చి పరిష్కరించాల్సిం దిగా సూచించారు. తరగతిలో బాగా సమాధానాలు ఇచ్చిన విద్యార్థులకు నోట్ పుస్తకాలు బహూకరించారు. డి.ఈ.ఒ గోవిం దరాజులు, పానగల్ ఎంపీడీఓ గోవిందరావు, చిన్నంబావి ఎంపీడీఓ వెంకటరమణ, ఎస్. ఒ హేమలత, వీపనగండ్ల కస్తూరిబా గాంధీ ఎస్. ఒ అరుణ, ఎ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో కాకతీయ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**మంథని ఆగస్టు 21 (నినాదం న్యూస్):** 78 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ వారు నిర్వహించిన క్రీడలలో కాకతీయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం విద్యార్థులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చేతుల మీదుగా మెమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యుతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వారన్నారు. యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధిస్తే బాగుంటుందని తెలిపారు. కబడ్డీ 1 ప్రైజ్, షార్ట్ పుట్ 1,3 ప్రైజ్, డిస్క్ త్రో 3 ప్రైజ్ సాధించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కిరణ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలి....

**రూరల్ సిఐ అఫ్జలుద్దిన్**



**బెల్లంపల్లి ఆగస్టు 21 (నినాదం న్యూస్):** విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని బెల్లంపల్లి రూరల్ సిఐ అబ్జలుద్దీన్ విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడానికి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ బుధవారం యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సిఐ తెలిపారు. అందులో భాగంగానే పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలలో ఆంటీ నార్కోటిక్స్ కు సంబంధించిన ఎస్సే కాంపిటీషన్స్, అదేవిధంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని విద్యార్థులను ఉద్దేశించి బెల్లంపల్లి రూరల్ సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ మహేందర్, సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి యూనిట్లను కేటాయించండి...

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్)** స్వయం సహాయక మహిళ బృందాలకు యుద్ధ ప్రతిపాదికన ఉపాధి యూనిట్లను కేటాయించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లతో (సి ఓ) ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు సంబంధిత అంశాల పై ఏర్పాటు చెందిన సమీక్షా సమావేశానికి కమిషనర్ హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బల్దియా వ్యాప్తం గా ఇప్పటివరకు గ్రౌండింగ్ ఐన యూనిట్‌ల పురోగతిని సివోల వారిగా అడిగి తెలుసుకొన్న అనంతరం మాట్లాడుతూ ప్రతి సి ఓ వారంలోగా కనీసం 10 యూనిట్లను ఏర్పాటు లక్ష్యం గా పని చేయాలని, ఎస్ ఎస్ జి బృందాలకు బ్యాంకు లింకేజీ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సి ఓ లు సహకరించాలని, ఏర్పాటు చేసే యూనిట్లలో ప్రధానంగా క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ క్యాటరింగ్, గృహ సేవిక నిర్మాణ రంగ సేవలు, వంటి వాటికి ప్రాధాన్యం కల్పించా లని, ఏర్పాటు చేసే ప్రతి యూనిట్ కి బ్రాండింగ్ ఇవ్వ డంతో పాటు క్యాంటీన్లలో తయారయ్యే ఆహార పదార్థా లను మిగితా ఆహార పదార్థాల మాదిరిగా కోరుకున్న చోటికి అందించేలా స్విగ్గి వారి సహకారం తీసుకొని వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేలా చూడాలని, ఎంబ్రాయిడరీ యూనిట్ లు ఎంచుకున్న బృందాలకు అమోజన్ ద్వారా కొనుగోలు చేసేలా సహకరించాలని కమీషనర్ అన్నారు. కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టి ఎం సి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సకినాల రమేష్, శ్రీలత, రాజ్ కుమార్, స్వాతి, సునీల్, రజిత, అలీ, తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- **సింగల్ యూజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు**
- **మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**మంథని ఆగస్టు 21 (నినాదం న్యూస్):** డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇన్ ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచించారు. బుధవారం మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో అమర్చిన పరికరాలు, రోగులకు అందించే సేవలు తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటుచేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం, సీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని, అదేవిధంగా మహాదేవపూర్ ఆసుపత్రిలో కూడా ఐదు పడకల డయాలసిస్ కేంద్రం రోగులకు సేవలు అందిస్తుందని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో సింగిల్ యూసెజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. డయాలసిస్ సేవలు అందుకుంటున్న రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముంద స్తుగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. గుంజపడుగు గ్రామంలో వైరల్ జ్వరాల కేసులు అధికంగా ఉన్నాయని మంత్రి తెలుసుకున్నారు. గుంజపడుగు గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఇంటింటికి సర్వే చేపట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని మంత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కావడం చాలా సంతోషకరమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తన వంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## కేజీబీవీ ఉపాధ్యాయులకు పరస్పర బదిలీలకు అవకాశం

**23 లోపు దరఖాస్తు చేసుకోవాలి: డీఈవో మాధవి**

**పెద్దపల్లిప్రతినిధి, ఆగస్టు21(నినాదం):** కేజీబీవీ ఉపాధ్యాయులు ఆగస్టు 23 లోపు పరస్పర బదిలీల కోసం దరఖాస్తు చేసుకోవాలని డీఈవో మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాలు పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, పిజీసిఆర్టీ, సిఆర్టీ, పీఈటీ, ఎఎన్ఎం, అకౌంటెంట్ పరస్పర జిల్లా/ అంతర్ జిల్లా పరిధిలో షిఫ్టింగ్ కొరకు ఆగస్టు 1 నాటికి రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు https://school.telangana.gov.in/ISMS/ నందు ఆగస్టు 23 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం..

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**





**మంథని ఆగస్టు 21 (నినాదం న్యూస్):** మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, మహిళలు వ్యాపారాలలో రాణించి గొప్పగా ఎదగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. బుధవారం మంథనిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 24 లక్షల 50 వేల రూపాయలతో మంథని పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన 3 స్వచ్ఛ ఆటో లను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో మంథని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 13 కోట్ల 95 లక్షల రూపాయలతో 7 ప్యాకేజీలలో మంథని పట్టణంలోని ప్రతి వార్డుకు సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు కల్పించేలా శంకుస్థాపన చేసుకున్నామని, ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, వచ్చే 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలు అందజేసి మహిళలచే వివిధ వ్యాపార వాణిజ్య యూనిట్ల స్థాపనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో పావుల వడ్డీ పథకాన్ని ప్రారంభించి స్వ శక్తి మహిళా సంఘాల సభ్యులను లక్షాదికారులను చేశామని మంత్రి గుర్తు చేశారు. మహిళలచే 12 రకాల వాణిజ్య వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు గుర్తించామని, మార్కెట్ లో డిమాండ్ ప్రకారం వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంథని ప్రాంతంలో 40 లక్షల వ్యయంతో 25 మహిళా సంఘాలచే మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం 165 మహిళా సంఘాలకు 20 కోట్ల 67 లక్షల బ్యాంక్ లింకేజీ రుణం పంపిణీ చేస్తున్నామని, వీటినీ మహిళలు వినియోగించుకుని వ్యాపార రంగంలో ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు విషయంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. ఒక సంవత్సర కాలంలో క్వాలిటేటివ్ చేంజ్ రావాలని, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు సద్వినియోగం అయ్యే విధంగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని మంత్రి సూచించారు. ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వల్ల మంథని వెనుకబడిందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో నేడు ప్రారంభించిన 3 స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తూ పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడే విధంగా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రజాప్రతినిధుల అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతులు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడొద్దు..

- **అధికారం పోయినా కేటీఆర్ కు అహంకారం తగ్గలేదు..**
- **2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది**
- **కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం న్యూస్ ):** సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి రుణమాఫీ లో ఆలస్యం జరుగుతున్నదని, అలాంటి వారికి రుణాన్ని మాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని, మళ్లీ రెట్కతులు రుణాలు తీసుకునేలా అవకాశం కల్పించిందని చెప్పారు. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీన్ని రైతులు గమనించాలని కోరారు. వారి ట్రాప్ లో రైతులు పడవద్దని, లేనిపోని కన్ఫ్యూజ్ క్రియేట్ చేసి మోసం చేస్తారని సూచించారు. వారి మాటలు నమ్మి ముందుకు రావద్దు అని, గత పదిహేనుల కాలంలో రైతులను నట్టేట ముంచిన ఘనత బీఆర్ఎస్ దేనని పేర్కొన్నారు. వారిని నమ్మితే నట్టేట ముస్తారని చెప్పారు. గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు, గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి పదేండ్ల సమయం తీసుకోలేదని, అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు. అధికారం పోయిన మాజీ మంత్రి కేటీఆర్ కు అహంకారం తగ్గడం లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని సంభందిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు.

## తక్షణమే రుణమాఫీ చేయాలి: మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



**మల్యాల, ఆగస్టు 21 ( నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల-కరీంనగర్ రహదారిపై కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో బుధవారం రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా, విడతల వారీగా కాకుండా ఏకకాలంలో రెండు లక్షల లోపు అప్పు ఉన్న రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రవి శంకర్ రోడ్డుపై పడుకుని రాస్తారోకో చేయడంతో రోడ్డుకిరువైపుల అనేక వాహనాలు నిలిచిపోయాయి. దీంతో రాస్తారోకో ప్రదేశానికి పోలీసులు చేరుకొని టిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకొని ట్రాఫిక్ ను క్రమదీకరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం లోని వివిధ మండలాల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ ప్రజలను గాలికి వదిలేసిన గంగుల

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్**



**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం న్యూస్):** ఓట్లేసి గెలిపించిన పాపానికి నమ్ముకున్న కరీంనగర్ ప్రజలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అందుబాటులో ఉండకుండా స్థానిక సమస్యలను గాలికి వదిలేసి నిత్యం విదేశీ పర్యటనలు చేయడం హైదరాబాద్ ఢిల్లీకి తిరగడం వరకే పనిగా మారిందని ప్రతిపక్ష హెూదాలో స్థానిక సమస్యలపై ప్రభుత్వంపై ఒక్కగానొక్క విమర్శ చేయకుండా నోరు మూసుకొని ఉండటంలో ఆంతర్యం ఏమిటో, స్పష్టం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ళపు రమేష్ మాట్లాడారు. బిజెపి పార్టీని కేంద్రమంత్రి బండి సంజయ్ నీ విమర్శించడం ఆపి కరీంనగర్ నగర అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. ఓటు వేసిన పాపానికి ప్రజలు నేడు గోసపడుతున్నారని కరీంనగర్ నియోజకవర్గంలో వందలాది సమస్యలు తిష్ట వేసి ఉన్న అట్టి సమస్యల పరిష్కారానికి గెలిచినప్పటి నుండి ఎమ్మెల్యే ఎంత మేరకు ప్రజల్లో తిరిగి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. కరీంనగర్ ఎమ్మెల్యే అధికారిక వాట్సాప్ గ్రూపులో జగిత్యాల జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఇతర టిఆర్ఎస్ నేతలకు సంబంధించిన పత్రిక ప్రకటనలు వస్తున్నాయి తప్ప ఎమ్మెల్యే వి ఏ ఒక్క ప్రభుత్వంపై విమర్శ చేసినట్టుగానే ప్రజా సమస్యలపై స్పందించినట్టుగానే కనిపించక పోవడం దారుణం అన్నారు. ఎమ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నది కూడా అర్థం కాకుండా ప్రస్తుత వ్యవస్థ తయారయిందని ఆరోపించారు. ఉనికి కోసం ఉబలాటపడే నాయకుడు వెలిచాల రాజేందర్ రావు అని పసలేని పనికిమాలిన విమర్శలు చేస్తూ తాను తవ్వుకున్న గోతిలో తానే పడుతున్నట్లు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. బిజెపిని విమర్శిస్తేనే నీకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి వస్తుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయించే దమ్ము రాజేంద్ర రావుకు ఉందా అని ప్రశ్నించారు. ఆసరా పెన్షన్ల పెంపు ఎప్పుడు చేస్తారని పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ జరగలేదని కల్యాణ లక్ష్మి లో తులం బంగారం సంగతి ఏందని పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆర్థిక సాయం కి సంబంధించిన ప్రకటన ఎప్పుడు అమలవుతుందని ఇలా చెప్పుకుంటూ పోతే ఇన్నోవా హామీలు ఉన్నాయని వాటిని అమలు చేయించకుంటే నిత్యం బిజెపిని విమర్శించే రాజేంద్ర రావు కరీంనగర్ లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. విలేకరుల సమావేశం లో కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ**




**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్):** ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున కాలానుగుణంగా సంభవించే వ్యాధుల పట్ల ప్రజలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ పిలుపునిచ్చారు. బుధవారం కాశిబుగ్గ, దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన మలేరియ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాల తెలుసుకున్నారు. అక్కడ నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రస్తుతం సీజనల్ వ్యాధులు నమోదు అవుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి కీ తిరుగుతూ జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి దోమల ద్వారా, నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుండి రక్షణ పొందాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది సహకారంతో నీటి నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల నివారణ మందు పిచికారి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు జిల్లాలో అదుపులోనే ఉన్నాయని, ప్రజలు వ్యాధుల పట్ల భయభ్రాంతులకు గురికాకుండా జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా నమోదైన మలేరియా వ్యాధిగ్రస్తుని ఇంటి చుట్టుపక్కల ఆల్ఫా సైఫర్మెత్రిన్ అనే దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ భరత్, ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్లు అజయ్, విజయేంద్ర కుమార్, హెల్త్ సూపర్వైజర్లు సదానందం, మధూకర్, సి ఓ జన్ను కోర్నెల్, వైద్య సిబ్బంది ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 నిమిషాల్లోనే శనగపప్పుతో టేస్టీ స్వీట్..



**కావలసిన పదార్థాలు...** శనగపప్పు: ఒక కప్పు, పాలు: రెండున్నర కప్పులు, నెయ్యి: అర కప్పు, చక్కెర: ముప్పావు కప్పు, కోవా: పావు కప్పు, యాలకుల పొడి: ఒక టీస్పూన్, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

**తయారీ విధానం...** శనగపప్పును బాగా కడిగి రెండు గంటలపాటు నానబెట్టాలి. స్టవ్‌మీద కుక్కర్ పెట్టి.. నానబెట్టిన శనగపప్పు, పాలు పోసి మూతపెట్టి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ప్రెషర్ పోయాక శనగపప్పును మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి పావు కప్పు నెయ్యి వేయాలి.వేడయ్యాక శనగపప్పు మిశ్రమం జోడించి సన్నని మంటపై కలుపుతూ వేయించాలి. ప్రతి ఐదు నిమిషాలకు రెండు టీస్పూన్ల నెయ్యి వేస్తూ బాగా వేయించాలి. నెయ్యి పైకి తేలేలా వేగిన మిశ్రమంలో కోవా, చక్కెర, యాలకుల పొడి వేసి దగ్గర పడేవరకు ఉడికించాలి. చివరగా తరిగిన బాదం చిలకరించి దించుకుంటే శనగపప్పు హల్వా సిద్ధం.



## హిమోగ్లోబిన్ ఎక్కువైనా కష్టమే

శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయులు పరిమితికి మించి ఉంటే గుండెపోటు, పక్షవాతం, రక్తంలో గడ్డలు లాంటి వాటి ముప్పు పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎముక మూలుగలో అసాధారణ పరిస్థితుల కారణంగా రక్తంలో ఎర్ర రక్తకణాలు పెరిగిపోతాయి. దీన్ని పాలిసైథీమియా అని పిలుస్తారు. ఇలా ఎక్కువైన ఎర్ర రక్తకణాలు రక్తాన్ని మందంగా చేస్తాయి. దీంతో రక్త ప్రవాహం నెమ్మదిస్తుంది. ఇది రక్తంలో అవరోధాలు (బ్లడ్ క్లాట్స్) లాంటి తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. ఎముక మూలుగలో విపరీత పరిస్థితులు మాత్రమే కాకుండా, ధూమపానం లాంటి దుర్వ్యసనాలు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు, ఎక్కువ కాలంపాటు ఎత్తయిన ప్రదేశాల్లో నివాసం ఉండటం లాంటివి కూడా పాలిసైథీమియాకు దారితీస్తాయి. ఒక డెసీలీటర్ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు పురుషుల్లో అయితే 16.5 గ్రాములు, స్త్రీలలో అయితే 16 గ్రాములకు మించితే అసాధారణంగా పరిగణిస్తారు. పాలిసైథీమియా లక్షణాలను గుర్తించలేం. కాబట్టి, రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు పెరిగిపోవడాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుల సాయం తీసుకోవాలి. లేకుంటే, ఇది బ్లడ్ క్లాటింగ్‌తోపాటు గుండెపోటు, కాళ్లు, ఉదర భాగం (అబ్డామెన్)లో రక్తం ప్రవాహంలో అవరోధాలకు దారితీస్తుంది. ఇక రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్టు తేలితే, మరిన్ని వివరాలు, చికిత్స గురించి హెమటాలజిస్టును సంప్రదించాలి. కాగా పాలిసైథీమియా సమస్య తలెత్తినప్పుడు నిద్రలో శ్వాస సరిగ్గా ఆడని పరిస్థితి అయిన స్లీప్ ఏప్నియాతోపాటు గుండె, ఊపిరితిత్తుల సమస్యలు కూడా చుట్టుముట్టొచ్చు.

అవని

## చేపగుడ్లతో ఆరోగ్యానికి ఎంతో మేలు..

చేపలు మాత్రమే కాదు, చేపల గుడ్లు కూడా ఆరోగ్యానికి చాలా మంచివని, ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి చేపల గుడ్లు ఎంతో మేలు చేస్తాయని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. కానీ వాస్తవానికి చాలామంది మార్కెట్‌లో చేపలను ముక్కలుగా కట్ చేయించిన తర్వాత వాటిలో చేపగుడ్లు వస్తే పారవేస్తారు. మీరు కూడా గతంలో అలాగే చేసి ఉండవచ్చు. కానీ చేప గుడ్లతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలిస్తే మాత్రం ఇకపై ఆ పనిచేయరు. కచ్చితంగా చేప గుడ్లను ఇంటికి తీసుకెళ్లి వండుకుని తింటారు.

**ఎలా వండుకోవాలి..?...** చేపగుడ్లతో అనేక ప్రయోజనాలు ఉన్నా వాటిని వండటం చాలా మందికి తెలియదు. కానీ అది పెద్ద కష్టమేం కాదు. చేపలు వండినట్లుగానే చేపగుడ్లను కూడా రకరకాలుగా కూరలు వండుకోవచ్చు. ఫ్రై చేసుకుని కూడా తినవచ్చు. వండే విధానం తెలియకపోతే యూట్యూబ్‌లో చూసి మీకు నచ్చిన ఫ్లేవర్‌లో వండుకోండి. వాటిని ఏ పద్ధతిలో వండుకున్నా ఆరోగ్య ప్రయోజనాలు ఒకేలా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**ప్రయోజనాలు..**

1. సాధారణంగా చేపగుడ్లలో విటమిన్ ఉంటుంది. ఈ విటమిన్ కంటి చూపును మెరుగుపరుస్తుంది. కళ్లకు హాని జరుగకుండా కాపాడుతుంది.
2. రెగ్యులర్‌గా చేపగుడ్లు తింటే మీ రక్తంలో హిమోగ్లోబిన్ పెరుగుతుంది. రక్తం శుద్ధి అవుతుంది. రక్తహీనతతో బాధపడేవారికి చేపగుడ్లు దివ్యౌషధంలా పనిచేస్తాయి.
3. చేపగుడ్లలో విటమిన్  కూడా ఉంటుంది. ఇది మీ ఎముకలు, దంతాలను బలంగా తయారు చేస్తుంది. అంతేగాక గుండె జబ్బులు రాకుండా విటమిన్ కాపాడుతుంది.
4. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు క్రమం తప్పకుండా చేపగుడ్లు తినాలి. దాంతో సమస్య నుంచి త్వరగా పరిష్కారం లభించే అవకాశం ఉంది.
5. అధిక రక్తపోటు సమస్య ఉన్నవారికి కూడా చేపగుడ్లు చాలా మంచివి. రెగ్యులర్‌గా చేపగుడ్లను ఆహారంగా తీసుకుంటే బీపీ సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుంది.



# క్యాన్సర్ గుప్పిట నవతరం

*నవతరం జనాభాలో క్యాన్సర్ కేసులు ఇంతలంతలుగా పెరిగిపోతున్నాయి. 1980వ దశకం తర్వాతి తరం క్యాన్సర్ బారినపడటానికి అనేకానేక కారణాలు ఉన్నాయి. ఊబకాయం, నాసిరకం ఆహారం, పర్యావరణ కారకాలు, వ్యాయామం లేకపోవడం, తగినంత నిద్ర లేకపోవడంతో సంబంధం ఉందంటున్నారు నిపుణులు. లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం నవతరం వారిలో 17 రకాల క్యాన్సర్లు పెరిగిపోతున్నట్టు వెల్లడైంది. ఇక క్యాన్సర్ రావడానికి జన్యుపరమైన, పర్యావరణ పరమైన కారణాలతోపాటు జీవనశైలి కూడా కారణమ వుతున్నది. కాబట్టి, ఈ దిశగా మన రోజువారీ అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.*



**బరువు...** ఇటీవలి కాలంలో ఊబకాయంతో ముడిపడిన క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. అధిక బరువు కారణంగా పేగు విసర్జక వ్యవస్థకు సంబంధించిన కొలరెక్టల్, గర్భాశయ లోపలి పొర (ఎండోమెట్రియల్), కిడ్నీ, అన్నవాహిక, క్లోమగ్రంథి, కాలేయం, పిత్తాశయ క్యాన్సర్ల ముప్పు పొంచి ఉంటుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించి బరువు తగ్గించుకోగలిగితే క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.

**శాకాహార విధానం...** గింజలు, పండ్లు, ముతక ధాన్యాలు, టోఫు, చిక్కుళ్లు వంటి మొక్కల నుంచి వచ్చే ఆహారం క్యాన్సర్‌ను ఆమడదూరంలో ఉంచుతుంది. ఓ అధ్యయనం ప్రకారం మొక్కల ఆధారిత ఆహారం క్యాన్సర్ వచ్చే ముప్పును 47 శాతం తగ్గిస్తుందని తేలింది. పండ్లు, కూరగాయలు, గింజలు, ఆలివ్ నూనె వాడకం ద్వారా ప్రొస్టేట్ క్యాన్సర్ ఉన్న పురుషులు వ్యాధి ముదరడాన్ని తగ్గించుకోవచ్చని ఈ అధ్యయనం వెల్లడించింది.

**ఎక్కువసేపు కూర్చోవద్దు...** రోజులో 10 నుంచి 12 గంటలపాటు ఒకే దగ్గర కూర్చోవడం, తగినంత శారీరక శ్రమ చేయకపోవడం కూడా క్యాన్సర్ ముప్పును పెంచుతుంది. శారీరకంగా చురుగ్గా ఉండేవారితో పోలిస్తే ఒకే దగ్గర కూర్చుని గడిపేవాళ్లలో క్యాన్సర్‌తో మరణించే ముప్పు 82 శాతం ఎక్కువని ఎండీ ఆండర్సన్ క్యాన్సర్ సెంటర్ తెలిపింది.

**ప్రాసెస్డ్ ఆహారం వద్దు...** చిప్స్, బర్గర్లు, పిజ్జా, కోలా, సమోసాలు మన జీవితంలో భాగమైపోయాయి. అయితే, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార పదార్థాల్లో చక్కెరలు, సోడియం ఎక్కువగా ఉంటాయి. ఎక్కువ క్యాలరీలు, తక్కువ పోషకాలు ఉండే ఇలాంటి ఆహారం కారణంగా ఊబకాయం బారినపడతాం. ఇది క్యాన్సర్ ముప్పును పెంచుతుంది.

**ఫైబర్ ఎక్కువగా...** ఎక్కువ కొవ్వు, తక్కువ ఫైబర్ ఉన్న ఆహారాలు మన ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతాయి. పొట్ట (బోవెల్), ఊపిరితిత్తులు, ప్రొస్టేట్, గర్భాశయం (యూటరైన్) సహా ఎన్నో క్యాన్సర్లకు కారణమవుతాయి. కాబట్టి, ఫైబర్ సమృద్ధిగా ఉండే పండ్లు, కూరగాయలు, గింజలు తినాలి. రోజుకు ఎనిమిది నుంచి పది గ్లాసుల నీళ్లు తాగాలి.

**ఎండలో గడపొద్దు...** ఎండ ఎక్కువగా ఉండే మధ్యాహ్న వేళలో బయటికి వెళ్లొద్దు. ఈ సమయంలో సూర్యుడి కిరణాల వల్ల అల్ట్రా వయోలెట్ రేడియేషన్‌కు గురవుతాం. ఇది మన చర్మ కణాల్లో ఉండే డీఎన్ఏను ధ్వంసం చేస్తుంది. చర్మ క్యాన్సర్‌కు కారణమవుతుంది. అందువల్ల మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య బయటికి వెళ్లాల్సి వస్తే ఎండ పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఇంటి తిండే మంచిది...** ఇంటి తిండి అయితే మనకు నచ్చినట్టుగా, ఆరోగ్యకరంగా, పరిశుభ్రంగా, తాజాగా చేసుకుంటాం. ఆయుర్వేదం కూడా అప్పుడే వండుకున్న ఆహారం తింటే మంచిదని చెబుతున్నది. ఇంటి వంటలోనూ క్యాలరీలు తక్కువ, ఫైబర్, ప్రొటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. క్యాన్సర్ సహా ఎన్నో రోగాలు ఇంటి భోజనంతో పరారవుతాయి.




NINADAM
MARKET

## ప్రపంచంలోనే అత్యుత్తమ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌గా శక్తికాంత దాస్



ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వరుసగా రెండోసారి ప్రపంచంలోనే అత్యుత్తమ సెంట్రల్ బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. యూఎస్‌కు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఇచ్చిన ర్యాంకుల్లో ఆయనకు నెంబర్ వన్ ప్లేస్‌లో నిలిచారు. గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ ప్రకారం.. ఈ ఏడాది శక్తికాంత దాస్‌కు ఏ ప్లస్ రేటింగ్ లభించిందని ఆర్‌బీఐ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఏ ప్లస్ రేటింగ్‌ను ముగ్గురు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారని పేర్కొంది. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీరేట్ల నిర్వహణ ఆధారంగా సెంట్రల్ బ్యాంకుల గవర్నర్‌లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించగా.. అద్భుతమైన పనితీరుకు ఏ, అధ్వాన్న పనితీరు కనబరిచిన వారికి ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. శక్తికాంత దాస్‌తో పాటు డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్?, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఏ ప్లస్ రేటింగ్‌ను సాధించిన వారిలో ఉన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ వార్షిక సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ బ్యాంకర్లను గౌరవిస్తుంది. వ్యూహాలు వాస్తవికత, సృజనాత్మకత, పట్టుదల ఆధారంగా రేటింగ్స్ ఇస్తుంది. ఆయా గవర్నర్ల ద్వారా సమిష్టి కృషితో ప్రపంచ వ్యాప్తంగా దేశాల్లో ద్రవ్యోల్బణ రేటును గణనీయంగా తగ్గించడంలో సహాయపడిందని పేర్కొంది. గ్లోబల్ ఫైనాన్స్ 1994 నుంచి ఏటా సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ ప్రచురిస్తుంది. యూరోపియన్ యూనియన్, ఈస్టర్న్ కరేబియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ సెంట్రల్ ఆఫ్రికన్ స్టేట్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ వెస్ట్ ఆఫ్రికన్ స్టేట్‌తో సహా దాదాపు 100 దేశాలు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌లను గ్రేడ్ చేస్తుంది.

## భారీగా పెరిగిన బంగారం ధరలు!

లవర్స్‌కి షాకింగ్ న్యూస్. నిన్న స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు.. నేడు భారీగా పెరిగాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.500 పెరగగా.. 24 క్యారెట్లపై రూ.550 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (ఆగష్టు 21) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,100లుగా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,200లుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,100లుగా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,200గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.67,250 పలకగా.. 24 క్యారెట్ల ధర రూ.73,350గా ఉంది. బెంగళూరు, కోల్‌కతా, పూణే, కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,100 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.73,200గా నమోదైంది. మరోవైపు నేడు వెండి ధర స్థిరంగా ఉంది. బుధవారం బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.87,000గా కొనసాగుతోంది. ముంబైలో కిలో వెండి ధర రూ87,000లుగా ఉండగా.. చెన్నైలో రూ.92,000లుగా నమోదైంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ.82,500గా.. హైదరాబాద్‌లో రూ.92,000లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో కూడా కిలో వెండి ధర రూ.92,000ల వద్ద కొనసాగుతోంది.

## ధీర్ఘకాలిక పెట్టుబడితో రాబడికి హామీ



ప్రపంచంలో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీ కారణంగా కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో మంచి రాబడినిచ్చే రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. కాబట్టి పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఏయే రంగాల్లో పెట్టుబడితో అధిక రాబడి ఆర్జించవచ్చో? ఓ సారి తెలుసుకుందాం. ఆర్టిఫిషియల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నందున ఈ రంగం అభివృద్ధికి పెట్టే పెట్టుబడి రాబోయే సంవత్సరాల్లో గణనీయమైన రాబడిని అందిస్తుంది. 2024 ప్రైవేట్ పెన్షన్ బేరోమీటర్ నివేదికలో క్యాపిటల్ గ్రూప్ విశ్లేషకులు పేర్కొన్న అనేక ప్రాంతాలలో ఏఐ ఒకటిగా. కొలంబియా థ్రెడ్‌నీడిల్, క్యాపిటల్ గ్రూప్‌ల సహకారంతో రూపొందించిన నివేదికలో కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రపంచ వాణిజ్య మార్పులు, వ్యవసాయంలో భవిష్యత్తు పెట్టుబడి ఎంపికలు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఏఐ అన్ని రంగాల్లో విస్తరిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. తయారీ లేదా ఆరోగ్య సంరక్షణలో అయినా ఏఐ ప్రతిచోటా ప్రత్యేక ముద్రను వేస్తుందని వివరిస్తున్నారు. అమెజాన్ వంటి పెద్ద కంపెనీలు ఏఐ పవర్డ్ రోబోట్‌లను తయారు చేస్తున్నాయి. ఇవి పనిని చాలా వేగంగా, సులభంగా చేస్తాయి. ఏఐ వల్ల ఉద్యోగాల్లోనూ పెద్ద సంక్షోభం ఏర్పడుతుందనేది వేరే విషయం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా ఎల్క్సీ వంటి భారతదేశంలో ఏఐపై పని చేస్తున్నాయి. ఆరోగ్య సంరక్షణ సేవల రంగం కూడా వేగంగా మారుతోంది. ఒక కొత్త సాంకేతికత సెల్ థెరపీ, దీనిలో కణాలు శరీరం వెలుపల మారుస్తారు. ముఖ్యంగా వ్యాధిని నయం చేయడానికి సెల్ థెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల చికిత్సను సులభతరం చేసే జీన్ సైలెన్సింగ్ వంటి సాంకేతికతలపై పరిశోధనలు జరుగుతు న్నాయి. పెద్ద పెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ దిశగా పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలి కంగా మెరుగ్గా ఉంటుంది. కరోనా కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా వస్తువుల సరఫరా పెద్ద మార్పులు వచ్చాయి. ప్రస్తుతం కంపెనీలు చైనాకు దూరంగా ఇతర దేశాలలో వస్తువులను తయారు చేయడం ప్రారంభించాయి. ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా దేశాలు దీని వల్ల లబ్ధి పొందుతున్నాయి. ఈ విషయంలో మెక్సికో ముందంజలో ఉంది. ముఖ్యంగా మంచి మౌలిక సదుపాయాల కారణంగా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. అలాగే వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీల సాయంతో రైతులు మరింత దిగుబడి సాధిస్తున్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్ అనే సాంకేతికతలో పంటల ప్రతి అవసరాన్ని పొలాల్లో సెన్సార్‌లను అమర్చడం ద్వారా గుర్తించడం ద్వారా పంట దిగుబడిని 30 శాతం వరకు పెంచడానికి సహాయపడుతుంది. దీంతోపాటు కొత్తరకం విత్తనాలను అభివృద్ధి చేసే పనులు కూడా కొనసాగుతున్నాయి. బేయర్ లాంటి కంపెనీలు ఈ రంగంలో ముందుకు సాగుతున్నాయి. ఇలాంటి కంపెనీల్లో పెట్టుబడితో పెట్టుబడిదారులు అధిక లాభాలను పొందవచ్చు.

## లక్షల్లో ఫ్రెషర్ల నియామకానికి కంపెనీలు రెడీ

ఢిల్లీ: ఓ వైపు ఐటీ రంగంలో ఉద్యోగాల కోత కొనసాగుతున్న వేళ.. కంపెనీల యాజమాన్యాలు భారీగా ఫ్రెషర్లను నియమిం చుకోవడానికి రెడీ అవుతున్నాయి. దేశంలోని 72 శాతం మంది యజమానులు 2024 చివరిలో ఫ్రెషర్‌లను నియమించుకోవాలని భావిస్తున్నారని తాజా నివేదిక వెల్లడించింది. టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ ఇందుకు సంబంధించిన రిపోర్ట్‌ని బుధవారం విడుదల చేసింది. ఈ సంస్థ దేశవ్యాప్తంగా 603 కంపెనీలపై సమగ్ర సర్వే నిర్వహించింది. గతేడాదితో పోల్చితే నియామక వృద్ధి 4 శాతం పెరిగింది. 2023లో ఇదే సమయంతో పోల్చితే 7 శాతం పెరిగిందని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ నివేదిక తెలిపింది. "నియామకాలు పెరగడం ఫ్రెషర్లకు శుభవార్తే అని చెప్పుకోవచ్చు. యజమానులకు పెరుగుతున్న విశ్వాసాన్ని ఇది ప్రతి బింబిస్తుంది. శ్రామిక లోకం ప్రతిభకు విలువైన అవకాశాలను అందిస్తుంది" అని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ వ్యవస్థాపకుడు, సీఈవో శంతను రూజ్ అన్నారు. తగ్గిన నిరుద్యోగిత రేటు.. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్  డేటా ప్రకారం భారతదేశ నిరుద్యోగిత రేటు 3.1 శాతానికి తగ్గింది. అయితే ఉపాధి కోరుకునే గ్రాడ్యుయేట్ ఫ్రెషర్‌ల సంఖ్య పెరుగుతోంది. ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లు, ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాలు, రిటైల్ వంటి పరిశ్రమలు ఫ్రెషర్ హైరింగ్‌లో ముందున్నాయని నివేదిక పేర్కొంది. ఫ్రెషర్లను నియమించుకునే ప్రణాళికలు కలిగిన సంస్థలు అత్యధికంగా(74 శాతం) బెంగళూరులో ఉన్నాయి. ముంబై 60 శాతం, చెన్నై 54 శాతంతో రెండు, మూడో స్థానంలో నిలిచాయి. ఫుల్ స్టాక్ డెవలపర్‌లు, ఎగ్జిక్యూటివ్‌లు, డిజిటల్ సేల్స్ అసోసియేట్‌లు,  డిజైనర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్‌లో ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులను కంపెనీలు ఎక్కువగా కోరుకుంటున్నాయి.   సర్వేలో పాల్గొన్న 70 శాతం మంది కంపెనీ యజమానులు.. వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారితో పాఠాలు చెప్పిస్తూ.. విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని, 62 శాతం మంది విద్యా సంస్థలకు, పరిశ్రమలకు నేరుగా టైఅప్ ఉండాలని సూచించారు.

## ఈ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తే కనకవర్షమే.. పెట్టుబడిదారులూ ఓ లుక్కేయండి

దీర్ఘకాలంలో అధిక రాబడి పొందటానికి సమర్థవంతమైన, నమ్మకమైన పెట్టుబడి మార్గాలను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. చాలామంది బ్యాంకుల్లోని ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులను పెట్టుబడి పెడతారు. నిర్ణీత కాలానికి వడ్డీతో పాటు అసలు తీసుకునే అవకాశం ఉంటుంది. వీటితో పాటు ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ పై ప్రజలకు అవగాహన పెరిగింది. దీర్థకాలంలో అధిక రాబడి వచ్చే అవకాశం ఉండడమే దీనికి కారణం. అయితే వీటిలో పెట్టుబడి పెట్టే ముందు అనేక అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. మెరుగైన రాబడి ఇస్తున్న ఫండ్ ను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు మీ పెట్టుబడికి తగిన రాబడిని అందుకోగలుగుతారు. అలాంటి వాటిలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ ఒకటి. దీని ద్వారా మీరు ఎలా సంపదను పెంచుకోవచ్చో తెలుసుకుందాం. స్థిరమైన పెరుగుదల.. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ కొంతకాలంగా స్థిరమైన మెరుగుదలను కనబరుస్తోంది. దీర్ఘకాలంలో సంపద సృష్టించాలనుకునే వారికి చాలా మంచి ఎంపికగా మారింది. ఉదాహరణకు ఈ ఫండ్ లో 2003లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ డబ్బు రూ.11.13 లక్షలు అవుతుంది. దీని ద్వారా దాదాపు 12.39 శాతం వార్షిక రాబడి అందుతోంది. ఈ ఫండ్ గతేడాది కూడా లాభాలలో నడిచింది. రూ. 10 వేల పెట్టుబడిని రూ.14,819 చేసింది. ఐదేళ్లలో అదే మొత్తం రూ.19,971కి పెరుగుతుంది. అంటే మీ పెట్టుబడిని దాదాపు రెట్టింపు చేస్తుంది.  ఈ ఫండ్ ప్రధానంగా స్టాక్ మార్కెట్, బంగారం, ఆస్తిలో మీ డబ్బును పెట్టుబడి పెడుతుంది. ఈ మూడు మార్గాల ద్వారా మీ రాబడి గణనీయంగా పెరుగుతుంది. తద్వారా ధీర్ఘకాలంలో రాబడికి దోహదపడుతుంది. ఈ ఫండ్ తన పెట్టుబడులలో 35 నుంచి వంద శాతం వరకూ రుణ రహిత ఎంపికలకు కేటాయిస్తుంది. పెట్టుబడిదారులు లాభాలను పెంచుకుంటూ పన్నులపై ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది. 2024 బడ్జెట్లో ప్రవేశపెట్టిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5 శాతం ఫ్లాట్ రేటుతో పన్ను విధిస్తున్నారు. దీని నుంచి పెట్టుబడిదారులు కనీసం 24 నెలల పాటు ఫండ్‌లో పెట్టుబడి పెట్టాలి. వడ్డీపై కూడా రాబడి.. మరో విషయం ఏమిటంటే కొనుగోలు చేసిన, మరొక పథకం నుంచి మారిన యూనిట్లను రీడీమ్ చేసినా, అలాట్‌మెంట్ చేసిన ఒక సంవత్సరంలోపు స్విచ్ చేసినా ఎటువంటి రుసుము లేకుండా 30 శాతం యూనిట్లను విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ ఫీచర్ కారణంగా చాలా ఫ్లెక్సిబిలిటీ లభిస్తుంది. పెట్టుబడిదారులు అత్యవసర పరిస్థితుల్లో ఛార్జీలు లేకుండా తమ పెట్టుబడిలో కొంత భాగాన్ని యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది. ప్రధానంగా సమ్మేళనం వడ్డీ అనేది మునుపటి కాలాల నుంచి ప్రధాన, సేకరించిన వడ్డీ రెండింటిపై లెక్కిస్తారు. అంటే వడ్డీ అదనపు వడ్డీని సృష్టించడం మొదలు పెడుతుంది దీని వల్ల మీ పెట్టుబడి విపరీతంగా పెరిగే అవకాశం కలుగుతుంది. ఎంపికే కీలకం.. మార్కెట్లో వివిధ రకాల పెట్టుబడి మార్గాలు, అవకాశాలు ఉంటాయి. వాటిలో మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్ కు అనుగుణంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. అదే మీ విజయానికి పునాది అని చెప్పవచ్చు. బలమైన రాబడిని అందించే ట్రాక్ రికార్డ్ ఉన్న మ్యూచువల్ ఫండ్‌లను అన్వేషించడం చాలా కీలకం.

# ఓటర్ జాబితా సర్వేకు పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(నినాదం న్యూస్):** జిల్లాలో సెప్టెంబర్ 15 వరకు కొనసాగనున్న బి.ఎల్.వో.ల ఇంటింటి ఓటర్ జాబితా సర్వేకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీవో లోకేశ్వర్ రావు తో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇంటింటి ఓటర్ జాబితా సర్వేపై బుధవారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 15వ తారీకు వరకు బూత్ లెవెల్ అధికారులు ఓటర్ జాబితా సర్వే కోసం ఇంటింటికి వెళ్తారని అన్నారు. మరణించిన ఓటర్లు, ఊరు వదిలి వెళ్ళిపోయిన ఓటర్లను గుర్తించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీల ప్రతినిధులపై ఉంటుందన్నారు. అటువంటి వారిని గుర్తించి వారికి మొదట నోటీసులు జారీ చేసి ఓటరు జాబితా నుండి తీసివేయడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితా తయారీ కోసం పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు ఈ సందర్భంగా పలు ప్రశ్నలు రాజకీయ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలకు ఉపయోగించిన వివి ప్యాడ్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను ప్రస్తుతం వ్యవసాయ గోడౌన్‌లో ఉన్నాయని పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల గోడౌన్లకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమయపాలన వీరికి పట్టదా..?

### ఐకెపి కార్యాలయంలో యధావిధి తథాప్రజా – ఆఫీసులో ఖాళీ కుర్చీల దర్శనం



**కారేపల్లి, ఆగస్టు 21 (నినాదం న్యూస్):** మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుంది. మహిళ గ్రూపులకు ఏ లోను కావాలన్నా ఆఫీసుల చుట్టూ ప్రదక్షణలు చేయక తప్పదనడా నికి నిదర్శనమే కారేపల్లి ఇందిరా క్రాంతి పథకం (సెర్ఫ్), (జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ) ఐకెపి కార్యాలయం అని చెప్పొచ్చు..

**అధికారుల ఇష్టారాజ్యం..** కారేపల్లి మండల కేంద్రంలోని ఉన్న ఐకెపి కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడంలో విఫలమవుతున్నారు. ఈ కార్యాలయంలో ఏపిఎం, ఏడుగురు సీసీలు, ఒక ఆపరేటర్, ఒక అకౌంటెడ్, ఒక స్వీపర్ మొత్తం 11 మంది విధులు నిర్వహించాల్సింది. కానీ బుధవారం 11 గంటలైనా ముగ్గురు సీసీలు, ఒక స్వీపర్ మాత్రమే ఆఫీసుకు హాజరయ్యారు. ఈ కార్యాలయంలో పనిచేసే కొంతమంది అధికారులు సుమారు పది సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహించడంతో సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగ విధులు నిర్వహిస్తున్నారని కార్యాలయానికి వచ్చే గ్రూపు సభ్యులు వాపోతున్నారు.

**వడ్డీ లేని రుణాలకు తప్పని కష్టాలు...** ఇందిరా కాంతి పథకం (సెర్ఫ్) కార్యాలయంలో లింకేజీ డాక్యుమెంట్లు కావాలన్నా, గ్రూపు రిజిస్టర్ పై సంతకాలు ఉండాలన్న బ్యాంకు రుణాలు పొందాలన్నా గ్రామస్థాయిలో పనిచేసే వివోఏ, సీసీల చేతులు తడపాల్సిందేనని గ్రూపు సభ్యులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పదిమంది గ్రూపు సభ్యులు ఏ లోను తీసుకోవాలన్న ఒక్కొక్కరు వేయి రూపాయల చొప్పున పదిమంది గ్రూప్ సభ్యులు కలిపి పది వేల రూపాయలు ముందు ముట్టచెబితేనేలోనుకు సంబంధించిన పనులు సాగుతాయని, నగదు ఇవ్వనిదే రుణం లేదని, ఐకెపి సిబ్బంది హుకుం జారీ చేస్తున్నట్లు మండలంలోని పలు గ్రూప్ సభ్యులు ఆరోపిస్తున్నారు. కారేపల్లి మండల కేంద్రంలో ఉన్న ఐకెపి కార్యాలయం పై, గ్రూప్ సభ్యులను ఇబ్బంది పెడుతున్న ఐకెపి సిబ్బందిపై జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ పిడి ప్రత్యేక దృష్టి సారించి, పల్లెల్లో పర్యటించి విచారణ చేపడితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..



# ఆపదలో ఆపన్నుడు... ఈ కౌన్సిలరు...

## అన్నివేళలా అందుబాటులో ప్రభాకరన్న





**బెల్లంపల్లి, ఆగస్టు 21 (నినాదం న్యూస్):** అన్నా అంటే చాలు.. ఆపదలో ఉన్నవారికి తన స్వంత కుటుంబ సభ్యుడి వలె ఆపన్నహస్తం అందిస్తున్నాడు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని13వ వార్డులో అభివృద్ధే లక్ష్యంగా ఆ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ మెరుపు వేగంగా ముందుకు సాగుతున్నారు.ఆయన హయాంలో వార్డు సర్వతోముఖాభివృద్ధిగా దినదినాభివృద్ధి చెందుతోంది. వార్డులో చీకటి అనే పదం వినబడకుండా, బురదమయమైన రోడ్లు అనే చర్చలు రాకుండా పేద ప్రజలందరికి అందుబా టులో ఉంటూ ప్రత్యేక మన్ననలు పొందుతు వేగంగా ముందుకు అడుగులు వేస్తున్నారు.వార్డులో ఏ కుటుంబానికైనా ఆపద ఉందంటే చాలు తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి ఆ కుటుంబానికి తనకున్న ఆర్థిక స్థితిలో తన వంతు సహాయం చేస్తు వార్డులోని ప్రజలను తన సొంత కుటుంబ సభ్యులవలే ఆదరిస్తున్న ఆయనకు ఆ వార్డు ప్రజలు జేజేలు పలుకుతున్నారు.వార్డు కౌన్సిలర్‌గా వార్డులోని ప్రజలకే కాకుండా కాంగ్రెస్ నాయకునిగా ఒబిసి సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ హోదాలో నియోజకవర్గంలోని ప్రజలందరికీ తన వంతు సహాయంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. అంతేకాకుండా వార్డులో వర్షాకాలంలో కాలువల పూడికలు తీయించడం,రోడ్ల మరమ్మతులకు మొరం మట్టితో రోడ్లు చదును చేయించడం, ఎప్పటికప్పుడు వార్డులోని వీధుల్లో వీధిలైట్ల ఏర్పాటుకై ఆయన నిరంతరం పనిచేస్తున్నాడు. వార్డులోని అంగన్వాడీ పాఠశాలలను, ప్రభుత్వ పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తు విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజన, వసతి సౌకర్యాలు అందించాలని సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఎప్పటికప్పుడు తన విలువైన సూచనలు ఇస్తూ, అందుకు అవసరమైతే తనకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచిస్తు, పాఠశాలల అభివృద్ధికై ప్రభుత్వ నుండి వచ్చే నిధులను సమకూర్చడంలో కృతనిశ్చయంతో పనిచేస్తున్న ఆయన పనితీరు పట్ల అధికారులతో పాటు ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన వార్డులో అభివృద్ధే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహాయ సహకారాలతో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ ప్రజలకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయించడంలోను తన పని తాను చేసుకుంటు ముందుకు సాగిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులు, అధికారులతో తనకున్న అనుబంధాలు, పరిచయాలతో నియోజకవర్గంలోని ప్రజలకు తనదైన శైలిలో ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి వారి అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషికి స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

### కళాకారులకు, గేయ, రచయితలకు ప్రోత్సాహం...

వార్డు, పట్టణం, జిల్లాలోని పలువురు జానపద, సినీ కళాకారులకు, గేయ రచయితలకు తనవంతు ప్రోత్సాహం అందించడంలోను ఆయన ముందుంటు వారి అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు కళాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎంతోమంది కళాకారులకు గేయ రచయితలకు సరైన ప్రోత్సహం లేక వెనుకబడిపోతున్న కళాకారులను వెతికి మరి వారికి తనవంతు ప్రోత్సాహం అందిస్తుండడం ఆయనకున్న కళాపోషణకు నిలువెత్తు నిదర్శనం అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కళాకారుల పట్ల ఆయనకున్న నిబద్ధతకు కళాకారులతో పాటు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని మంత్రికి విన్నపం




**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం న్యూస్):** చిగురుమామిడి మండలములో అధిక విద్యుత్ లోడు వల్ల విద్యుత్ వినియోగ దారులు, వ్యవసాయ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ను స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ కలిసి సమస్యను మంత్రి దృష్టికి తీసుకె ళ్లారు. ఈ మేరకు మంత్రికి వినతి పత్రం సమర్పిస్తూ, మంత్రి తో మాట్లాడుతూ, చిగురుమామిడి మండలములో మండల కేంద్రం, బొమ్మనపెళ్ళి, సుందరగిరి, ఉల్లంపెల్లి గ్రామాలకు అధిక లోడుతో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం, వర్షాకాలములో బ్రేక్ డౌన్ కావడముతో వినియోగ దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక చిగురు మామిడి మండల కేంద్రం నాలుగు ఫీడర్లతో సంబంధం ఉండి చిన్న చిన్న చిరు జల్లులకే కరెంట్ అంతరాయం కలుగుతుంది. ఇట్టి సమస్యను గత 3,4 సంవత్సరాల క్రితమే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇలాంటి పలు సమస్యల నివారణకు సుందరగిరి గ్రామ ములో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 మంజూరు చేయాలని కోరారు. సబ్ స్టేషన్ కు కావాల్సిన అనుకూ లమైన స్థల సేకరణ కూడా జరిగిందని ఆయన అన్నారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, విద్యుత్ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్కతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# సరిపోదా శనివారం...

# మీ అందరితో కలసి చూస్తా

## హీరో నాని సంచలన ప్రకటన

నాని హీరోగా నటించిన సరికొత్త చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆగస్టు 29న విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న నాని సినిమా గురించి పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. అభిమానులను ఉద్దేశించి నాని మాట్లాడుతూ.. 'మన మధ్య ఒక నమ్మకం, బంధం ఉంది. మన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే సినిమా ఇది. ఇప్పుడే చెబుతున్నా సినిమా హాళ్లు.. సినిమా హాళ్లలా ఉండవు. కాన్సర్ట్‌లా మారనున్నాయి. జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అదరగొట్టేస్తున్నారు. ఈ చిత్రాన్ని మీ అందరికీ చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సుదర్శన్ 35 ఎంఎంలో మీ అందరితో కలిసి సినిమా చూస్తా. నాతో సినిమా చూడ్డానికి వచ్చే ప్రతి అభిమాని చేతికి ఇలాంటి వస్త్రాన్ని కట్టుకుని రావాలి. కలుద్దాం. కలిసి సెలబ్రేట్ చేసుకుందాం. 24న ప్రీ రిలీజ్ జరగనుంది. ఆరోజు చాలా విశేషాలు చెబుతాం అని అన్నారు. అనంతరం దిల్‌రాజు మాట్లాడుతూ.. ఎస్.జె.సూర్య గురించి ముఖ్యంగా చెప్పాలి. 'గేమ్ ఛేంజర్' షూట్‌లో ఆయన ఎక్కువగా 'సరిపోదా శనివారం' గురించే మాట్లాడుతున్నారు. ఈ సినిమా విశేషాలను చెబుతున్నారు. దీనికి సంబంధించిన విషయాలను నాకు తరచూ షేర్ చేసినందుకు ఆయనకు థాంక్స్ చెప్పాలి. ట్రైలర్ రిలీజ్ అయిన వెంటనే నాని, నిర్మాత దానయ్య, దర్శకుడు వివేక్‌కు కాల్ చేశా. 'ఎంసీఏ', 'దసరా' చిత్రాలను ఇది తప్పకుండా బీట్ చేస్తుందని నేను నమ్ముతున్నా అని తెలిపారు. గతంలో నేనొకసారి దిల్‌రాజును కలిశా. ఎలాంటి దర్శకులతో వర్క్ చేయాలనుకుంటున్నావు? అని ఆయన నన్ను అడిగారు. దానికి నేను వేణు మంచి దర్శకుడని.. చక్కగా సినిమాలు తెరకెక్కిస్తున్నాడని.. అలాంటివారితో వర్క్ చేయాలని ఉందని చెప్పా. అది మేము సరదాగా మాట్లాడుకున్నాం. కొన్ని రోజులకు అది బయటకు వచ్చింది. మా కాంబోలో తప్పకుండా సినిమా ఉంటుంది. అది ఎప్పుడు అనేది చెప్పలేనని నాని తెలిపారు.




# కథకు తగ్గ పాత్రను చేయడం ఇష్టం: శ్రీనిహ



చిత్రపరిశ్రమలో ఎంతో మంది ప్రతిభ కలిగిన నటీనటులున్నారని, అలాంటి వారికి సినిమాల్లో అవకాశాలు రాకపోవడం ఎంతో బాధగా ఉందని యువ నటి శ్రీనిహ అన్నారు.'50-50' చిత్రంలో హీరోయిన్ చెల్లెలి పాత్ర ద్వారా తమిళ వెండితెరకు పరిచయమైన శ్రీనిహ 'ఆణ్ దేవతై', 'సైకో', హీరో సంతానం నటించి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'ఇంగే నాంగ దాన్ కింగు' వంటి చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించింది. ప్రస్తుతం '8 తోట్టాగల్' ఫేం వెట్రి, సీనియర్ నటుడు సత్యరాజ్ ప్రధాన పాత్ర లో తెరకెక్కుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ మూవీలో కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్‌గా నటించడానికి అన్ని రకాల అర్హతలున్నప్పటికీ ఆమెకు కేవలం చిన్నచిన్న పాత్రలకే పరిమితమైంది. ఈ క్రమంలో ఇప్పటివరకు తన సినీ ప్రయాణంపై ఆమె స్పందిస్తూ, 'కంటెంట్ బాగుంటే ఎలాంటి పాత్ర అయినా పోషించేందుకు సిద్ధంగా ఉన్నాను. నృత్య శిక్షణ సమయంలో ఉన్నప్పుడు తొలిసారి మోడలింగ్‌లో అవకాశం రావడంతో అంగీకరించి అప్పటినుంచి అనేక వాణిజ్య ప్రకటనలో నటించానని తెలిపింది. తర్వాత సినిమాల్లో నటించే అవకాశం వరించిందరని, దర్శక ద్వయం జేడీ-జెర్రీలతో కలిసి పనిచేశానుని తెలిపింది. అయితే ఆ తరహా ఒకే తరహా, గ్లామర్ ఎక్స్‌పోజింగ్ పాత్రలు వరుసగా వస్తుండటంతో వాటిని నిరాకరించానని పేర్కొంది. కథ డిమాండ్ చేస్తే గ్లామర్‌గా నటించడంలో తప్పులేదనీ, కేవలం సినిమా కోసం గ్లామర్‌గా నటించడం ఇష్టం లేదు. వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించాలన్నది నా కోరిక. సంతానంతో కలిసి నటించడం మంచి అనుభవం. తమిళ చిత్రపరిశ్రమలో కేవలం హీరోయిన్ పాత్రలకు మాత్రమే కాకుండా, ఇతర పాత్రలకు కూడా తమిళ కళాకారులకు అవకాశాలివ్వాలన్నారు.

# టాలెంట్‌కు వేదికగా సోషల్ మీడియా

### ఇమాన్వీ ఎంపికపై హను రాఘవపూడి

ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా కోసం కథానాయికగా సోషల్ మీడియా స్టార్ ఇమాన్వీ ఎస్మాయిల్‌ను చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో కథానాయికగా ఆమెను ఎంచుకోవడంపై దర్శకుడు హను రాఘవపూడి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సామాజిక మాధ్యమాల వల్ల కొత్త టాలెంట్‌ను వెతికి పట్టుకోవడం సులభమైందన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో కొత్త టాలెంట్‌ను వెలికితీయడంలో సామాజిక మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తమ కథకు అనుగుణంగా నటీనటు లను ఎంపిక చేసుకోవడంలో ఫిల్మ్‌మేకర్స్‌కు సోషల్ మీడియా ఎంతో సాయం చేస్తుంది. ఇమాన్వీ అందం, ప్రతిభ కలిగిన అమ్మాయి. అందరిలాగానే నేనూ ఆమె డ్యాన్స్ వీడియోలు చూస్తుంటా. ఆమె మంచి భరతనాట్యం డ్యాన్సర్. కళ్లతోనే ఎన్నో హావభావాలను పలికిస్తుంటుంది.



# రాముడి పాత్రధారికి ప్రశాంత చిత్తం అవసరం



నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్మాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. 'రామాయణ' పేరుతో ఇది రానుంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ రాముడిగా కనిపించనున్నారు. అయితే, రాముడిగా ఈ హీరోనే ఎంపిక చేసుకోవడంపై తాజాగా బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరి కంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నేను రణ్‌బీర్‌తో కలిసి చాలా ప్రాజెక్టులకు వర్క్ చేశాను. నటనలో ఆయనతో ఎవరూ పోటీ పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఇందులో అగ్రనటీనటులు భాగం కానున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించను న్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. ఇక దీని వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌ల కోసం నితేశ్ తివారీ టీమ్ ఆస్కార్ విన్నింగ్ కంపెనీ డీఎన్ఈజీ (ఆఔఇఢ)తో సంప్రదిం పులు జరిపిందట. ఈ సినిమాకు తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతను చిత్ర బృందం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.

## నినాదం సినిమా

### పుష్ప-2 పై ర్యూమర్స్

# కంటిన్యూ...



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యే కంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చిం ది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడు దల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహగానలు ఈ చిత్రంపై వున్నాయి. అంతేకాదు మెగాస్టార్ ఫ్యామిలీకి, అల్లు ఫ్యామిలీకి మనస్పర్థలు వచ్చాయని అల్లు అర్జున్ తన ఫ్రెండ్ కోసం వైసీపీ అభ్యర్థిని సపోర్ట్ చేయడంతో బన్నీని మెగా క్యాంప్ దూరం పెట్టిందని ఇలా రకరకాల ప్రచా రాలు వున్నాయి. అయితే ఇవన్నీ అసత్య ప్రచా రాలన్నీ పలు సార్లు మెగాస్టార్ కాంపౌండ్, అల్లు ఫ్యామిలీ వాళ్లు చెప్పినా.. రూమర్స్ ఆగడం లేదు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741